Regd. No. M. 1118

సంపుటం 48 సంచిక 276

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
చదువుచున్నారా ?
కుటుంబంలో ప్రతి ఒక్కరు
చదువదగిన కథలు,
విశేషాలు ఎన్నో ఉన్నాయి !!
విడువకుండా ప్రతివారము చదవండి.

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K NAGESWARA RAO

316966

మంగళవారం 9-1-1962 ★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

ప్రసవమైన తరువాత...
తల్లులకు బాధ్యత...
యు ఆరోగ్యము కాపాడు కొనుటకూ, బిడ్డ పోషణకు అవసరమైన తపోషణకూడా వృద్ధి చేసుకొనవలెను ఈ రెండు కార్యములు సాధించు టకు హైట్రేట్ (High Tiro) టానిక్ వాడవలెను ఆరోగ్యవంతమైన తల్లిని, బిడ్డను, పాందుటకు వెంటనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్లు: దాదా & కంపెనీ (ఆంధ్ర),
విజయవాడ-1. (ఆంధ్రప్రదేశ్)

ఇండొనీషియాకు పశ్చిమ ఇరియన్ ఆక్రమణ అంత సులభం కాదట

తీవ్రప్రతిఘటనతప్పదనిమెల్బోర్న్‌లోని డచ్చి రాయబారి డచ్చీలు

న్యూగినీ జకర్తా వశమైతే తమకంటే ఆస్ట్రేలియాకే ఎక్కువ ముప్పని వక్రాడన

మెల్బోర్న్, జనవరి 8

పశ్చిమ ఇరియన్‌ను స్వాధీనం చేసుకొనటం ఇండొనీషియాకు అంత సులభసాధ్యం కాబోదని ఆస్ట్రేలియాలో హాలెండు రాయబారి డాక్టర్ కె.జి. డిబ్బ్యూస్ రాత్రి ఇక్కడ అన్నారు.

ఫారిన్ కొలిబిజన్ కార్యక్రమంలో పాల్గొంటూ డాక్టర్ డిబ్బ్యూస్ ఇట్లా అన్నారు: పశ్చిమ ఇరియన్‌ను స్వాధీనం చేసుకోగల సైనికశక్తి ఇండొనీషియాకు వున్నమాట నిజమే. డచ్చి సైనికులు ఒకడుపుంటే ఇండొనీషియా సైనికులు 50 మంది మోపున వున్నారు. మాసైన్యం 5000 వుంది. అంటే వారికి 250 కలసి వస్తున్నన్నమాట. అయినా ఆప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవటం ఇండొనీషియాకు అంత సులభసాధ్యం కాదు. అది వారికి తెలిసివస్తుంది. అక్కడి యూరోపియన్లను ఆదరిస్తేనే మళ్లీ పోటికి తరలించడమనికి ఏర్పాట్లు చేశాము. మేము ఇయటి వారి నుంచి సహాయం ఏమీ పొందటంలేదు.

ఇంతకీ పశ్చిమ ఇరియన్‌కు ఏమి సంభవిస్తుందోనేది కూడా ఆస్ట్రేలియాకు చాలా ముఖ్యమైన అంశం. ఆస్ట్రేలియా మాదు. పాలు గేండ్ల క్రింద మరింత దృఢమైన పైకి ఆలంబించి వలసింది.

ఏమైనా, ఇండొనీషియాతో శాంతియుత పరిష్కారం సుసాధ్యమనే మా భావం. ఆ ప్రాంతానికి స్వయంనిర్ణయాధికారం, స్వాతంత్ర్యం వుండాలని మేము పట్టుదల పడేమాట నిజం. దానిని వలసగా వుంచుకోవాలనే కాంక్షయేమీ మాకేమీలేదు. కాని అక్కడి ప్రజల భవిష్యత్తు ఏమి కానున్నదో తెలుసుకోకుండా పశ్చిమ పోరాడటం మాత్రం మా అభిమతం కాదు.

హాలెండ్ త్వరపడక పోతే దండయాత్ర

ఇండొనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో నిన్న మూర్పు ఇండొనీషియాలోని బాంతాయిన్‌లో, 80 వేల ప్రజల హర్షధ్వనుల నడుమ, ఉపన్యసిస్తూ, హాలెండు మరియు పశ్చిమ ఇరియన్‌ను త్వరలో అప్పగించకపోతే ఇండొనీషియా దండయాత్ర చేస్తుందని హెచ్చరించాడు. ఈ విషయంలో దక్షిణాసియా జరగనివ్వటమూ, జరగనివ్వక పోవటమూ అన్నది కేవలం డచ్చివారి పైనే ఆధారపడి వున్నదన్నారు. సంప్రతింపులకు మేము సుముఖులమే. అయితే కుమ్మక్కు ఏర్పాటులకు కాదు. ఆ ప్రాంతాన్ని ఇండొనీషియాకు బాధ్యత పరచటం మీద మాత్రమే సంభాషణలు జరగాలి. ప్రాదేశిక బలప్రయోగం ఏదీ లభించదని కాబట్టి పోరాడ వలసివస్తుందనే మనం తెలుసుకున్నాను ఆ అవసరం కలగకుండా డచ్చివారు ఆ ప్రాంతాన్ని అప్పగించే టట్లయితే, ధన్యవాదాలు అర్పిస్తాము. మనకూ వారికీ కృతజ్ఞతాభావం లేదు కాదువారితో కరస్పర్శ చేయటానికి మేము సిద్ధం. మనం దండయాత్ర చేయటం ప్రపంచంలో కలవరం కలిగిస్తే పశ్చాత్తాపపడుతాము. కాని చేయం పశ్చిమ ఇరియన్ మనదేశంలో అంతర్భాగం అయితీరాలి. అదే మనధ్యేయం

ఇరియన్‌కోసం పోరాటానికి దక్షిణ పసిఫిక్ ప్రజాస్వామ్యకరం అవుతుంది డచ్చివారు యుద్ధనౌకలనూ, సైన్యాన్ని పంపిస్తున్నారట. మనకు భయంలేదు రేపటి రాత్రి వియ్యాలపాన్ని (చిన్న పడవలు) ఇరియన్ పడితే ఏ నాకు ఏమి చేయగలరు ! అని డాక్టర్ సుకర్నో అన్నారు. ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

డచ్చివారి ప్రతిఘటన మహా అయితే మూడు వారాలు

డాక్టర్ సుకర్నోతో పాటు ఈ ప్రాంతపు పర్యటనలో పాల్గొంటున్న బాధ్యతగల నాయకుడు ఫ్రిట్స్ కూరాట్స్ కిడిహిరో పత్రికలవారితో మాట్లాడుతూ ఇరియన్‌కోసం యుద్ధం అనివార్యం అయితే, మూడునూరాల లోపుగనే అది అరంభం అవుతుందనీ, డచ్చివారు మహా అయితే మూడువారాలపాటు ప్రతిఘటించగలరనీ అన్నారు.

దక్షిణ సిలిబీస్ ముఖ్యపట్టణం మకస్సర్‌లో ఇండొనీషియా మంత్రులూ, సేనాపతులూ నిన్నరాత్రి తమసేనలు ఇరియన్ చుట్టూ వున్న యుద్ధ స్థానాలకు బయల్దేరుతున్నట్లు తెలిపారు.

ఇక సైన్యం సహాయంతో పశ్చిమ బ్యాంటాలు పశ్చిమ ఇరియన్‌లో కలుపుతాయని ఆనాలోచిస్తున్నారనీ, గాత్రిస్తు డచ్చివారిని నిద్రపోనీ చ్చెదిలేదనీ ప్రధాన పరిశ్రమలమంత్రి చేరోల్ పారే అన్నారు.

ఇతర ప్రాంతాలనుంచి దక్షిణ సిలిబీస్ ఆదనపు బలగాలు అదేపనిగా చేరుకున్నాయని దక్షిణ సిలిబీస్ సేనాధికారి కర్నల్ అంతే యూసఫ్ అన్నారు.

పూర్వాలో క్రీస్తుపూర్వంలో వేదకమిదకు త్రోసుకువస్తున్న సుంపులలోకి పోకుండా ప్రధాని నెహ్రూను కొందరు పట్టుకొని వివరిస్తున్న దృశ్యం.

డాక్టర్ సుకర్నోపై హత్యాప్రయత్నం విఫలం

కారువెనక 100 గజాలలో చేతిబాంబు ప్రేలుడు: 31 మందికి గాయాలు: ఇద్దరి మృతి

ఆచూకీ తెలియని వ్యక్తి దుస్సాహసం

జకార్తా, జనవరి 8:

ఇండొనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నోను హత్యచేయాలనే ప్రయత్నం నిన్న మధ్యాహ్నం అనేచోట జరిగిందని తెలుస్తున్నది.

అయితే ఈ ప్రయత్నం విఫలమైనట్లు అంటారా నుంచి ఇండొనీషియను వార్తాసంస్థ తెలుపుతున్నది.

శ్రీ సుకర్నో తన పరివారజనంతో సహా, కారులో ఒక శ్రీదాలకరణకుంటా పోతూవుంటే ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఆయన పైకి చేతిబాంబును విసిరి కొట్టినట్లు 'అంటారా' వార్త తెలుపుతున్నది.

ఆ వ్యక్తి విసిరిన చేతిబాంబు శ్రీ సుకర్నోకు వందగజాల ఎడంగా ప్రేలి [illegible] మంది దానివల్ల గాయపడ్డారు.

తీవ్రగాయములయిన 31 మందిలోను కర్నాటక యిద్దరు ఒక పసిపిల్లతో సహా మరణించారని తెలుస్తున్నది.

గాయపడ్డవారిలో 14 మంది పిల్లలు, 10 మంది పౌరులు, ముగ్గురు పోలీసులు, ఒక సైనికుడు వున్నారట.

16 ఏళ్ళ ఇండొనీషియా అధ్యక్షుడు, శ్రీ సుకర్నో ఇంతకుపూర్వము. 1960 మార్చిలో ఒకసారి, 1957 నవంబరులో ఒకసారి—హత్యాప్రయత్నములు మంది బయటపడ్డారు. ఈ రెండు సందర్భాలలో ఆయనకు ఏమీ ప్రమాదము సంభవించలేదు.

1960 లో ఇండొనీషియా వైమానిక దళాధికారి ఒకరు యం. ఐ. డి. 17 విమానములో ఎగురుతూ అధ్యక్షుని ప్రాసాదముపై దాడి చేశాడు 1957 లో పాటాళాల పుట్టినరోజుమునుండి పడుతూ వుండగా అధ్యక్షుని కారుమీద చేతి బాంబులు విసిరారు.

అనేకమంది అరెస్టు

ఇండొనీషియా అధ్యక్షునిపై నిన్న జరిగిన హత్యాప్రయత్నము సందర్భమున అనేకమంది అరెస్టు అయినట్లు మకాస్సర్ పైనిక మండలాధికారి కేటెరాత్రి తెలియజేశారు.

పొగాకు నమలడం వల్ల కాన్సర్ వ్యాధి

కలకత్తా, జనవరి 7: పొగాకు అతిపరిమాణమలడంవల్ల పోటిలో కాన్సర్ వ్యాధి పస్తుందని పశ్చిమ జర్మనీలోని ఫ్రైబర్గ్ విశ్వవిద్యాలయంలో ఫార్మసీ కాలజీ, కాన్సరాలజీ ఆచార్యుడు డా॥ హెచ్. డ్రక్రీ ఇక్కడ హెచ్చరించాడు.

భారతదేశపు కాంగ్రెసు 69 వ మహాసభలలో నిన్న మాట్లాడుతూ పాశ్చాత్య దేశాలలో సిగరెట్లు త్రాగడం అలవాటయితే, భారతదేశంలో పొగాకు నమడం అలవాటని, డా॥ డ్రక్రీ వల్లడించాడు. గొలుసుకట్టుగా [illegible] పోతే ప్రాణం విడిచేస్థితికి వచ్చినవారికి 60 ఏళ్ళ వయస్సులో కాన్సర్ వ్యాధి పస్తుందని తమ పరిశోధనలవల్ల కనుగొన్నామని తెలియజేశాడు. సిగరెట్లు త్రాగడం కన్నా పైపు, చుట్టలు త్రాగడం మేలని తెలిపారు.

బ్రెజిల్, అమెరికా వంటి భారీపారిశ్రామిక దేశాలలో అదే పనిగా పొగ త్రాగడం ఒక పెద్ద విషమ సమస్యగా పరిణమించిందని, అలాగే పొగాకు నమలడం కూడా భారతదేశంలో పనుష్యే పని డా. డ్రక్రీ చెప్పారు

లావోస్‌కు అమెరికా సహాయం ఆపుదల

తటస్థ-వామపక్ష వర్గాలతో రాజీకి బాస్ ఓమ్ వత్తిడి

అమెరికా చర్యకు వియంతియేన్ ప్రతీకారం

వాషింగ్టన్, జనవరి 8:

ఈ జనవరిలో లావోస్‌కు ఆర్థిక సహాయం క్రింద అమెరికా యివ్వనలసివున్న 40 లక్షల డాలర్లు ఇంకా అందజేయ్యలేదని, సహాయం కొనసాగింపు విషయమై ఉన్నతస్థాయిలో పరిశీలనలు జరుగుతున్నవని నిన్న నిక్కడ అధికారవర్గాలు ధ్రువపరచినవి.

లావోస్‌కు అమెరికా చేస్తున్న ఆర్థిక సహాయంలో పైమొత్తం ఒకభాగం నూర్చివేసినవి అభిజ్ఞ వర్గాలద్వారా తెలియజేస్తున్నారు. అయితే ఆగ్నేయ ఆసియా రక్షణకు అమెరికా సైనిక సహాయం కొనసాగుతూ వున్నదట.

లావోస్‌లోని మితవాద వర్గీయుడు ప్రిన్స్ బౌన్ ఓమ్ ఇటీవలి పదవదిగా వాషింగ్టన్‌లో కొంత ఆపంతృప్తి జనింపజేసినట్లు తెలుస్తున్నది.

అమెరికా ఆహ్వానించిన రాజీ పథకాన్ని ఆయన తిరస్కరించారు. లావోసులో కొత్తగా ఏర్పడగల ప్రభుత్వంలో రక్షణ, దేశీయాంగకార్యాలయ విధానవర్గ వీయకుడు సౌవన్నా భూమా అనుచరుల ఆధీనంలో వుండదగునని అమెరికా పథకం సూచిస్తున్నది. ఇందుకు బౌన్ ఓమ్ అంగీకరించక పోయే పరిస్థితి సంక్లిష్ట ప్రభుత్వ నిర్మాణంపై రాజకీయ రాజీయం చర్చలు నిలిచిపోయినవి.

ఈ సైనిక ధనసహాయాన్ని అమెరికా కాత్కాలికంగా నిలిపివేసినదని ఇంతకు ముందు చెలుపడిన వి. ఎఫ్. పి. సంస్థ వార్త తెల్పుతున్నది.

తటస్థ విధానవర్గీయుడు సౌవన్నా భూమా రాకుమారుడయినట్లు, కమ్యూనిస్టు అభిమానవర్గమైన పథెట్ లావో నాయకుడు సౌభన్నవాంగ్ పట్ల మరింత సహనాధారపూర్వకమైన వైఖరిని తటస్థ విధానవర్గ ప్రధాని శ్రీ బౌన్ ఓమ్ అనుసరించేందుకు ఒత్తిడి తెస్తున్నదనే అమెరికా వలహా, సహాయం నిలుపుదల ఉద్దేశ్యమనిపూడా వి. యన్ నియన్ నుంచి ఏ ఎఫ్. పి. విలేఖరి వ్రాస్తున్నారు.

బౌన్ ఓమ్ ప్రభుత్వం అమెరికా ఒత్తిడికి లొంగకపోగా వియన్ నియన్ స్థావరాలలోని డాలర్ భాగాలను, ఫ్రాంక్ భాగాలను స్తంభింపజేస్తూ గురువారం ఉదయం ఉత్తరువు చేసింది తిప్పి లిఖితంగా డాలర్ పూరకం నిలుపజేసూడింతలయినది.

అమెరికా ఆర్థికపు ఒత్తిడికి బదులుగా మరికొన్ని పర్యాలను కూడా లావోస్ ప్రభుత్వం తీసుకొన నున్నట్లు తెలుస్తున్నది.

ప్రపంచ ద్రవ్యనిధికి 600 కోట్ల డాలర్లు

బ్రిటన్, అమెరికా, జర్మనీ ఋణసహాయం

వాషింగ్టన్, జనవరి 8:

అంతర్జాతీయ ద్రవ్యనిధికి "చిక్కు-పరిస్థితిలో సహాయంగా 600 కోట్ల డాలర్లు అప్పు ఇవ్వడానికి బ్రిటన్ సహా ప్రముఖ పారిశ్రామిక దేశాలు అంగీకరించాయి. ఒక్క అమెరికాయే 200 కోట్లవరకు ఇవ్వచూపింది. బ్రిటన్, పశ్చిమ జర్మనీలు చెరి 100 కోట్లు ఇవ్వదలచాయి.

కనీసం 550 కోట్ల డాలర్లకు కనీసం 7 దేశాలు అయినా ఈ పథకాన్ని పూర్తి పరిస్థితులు గెల్చి పాటు ఈ అప్పులిచ్చే ఏర్పాట్లు అమల్లో వుంటాయని ద్రవ్యనిధి ప్రకటించింది. కరెన్సీల మార్పిడికి విస్తృతాధికారాలు కలిగిందదలిచి వందకు తీసుకుంటాయనే ఆశపడ్డ మేరగానే. నిధి విఫలం కాలేదని చెప్పగల్గిన ప్రపంచ వాణిజ్యాభివృద్ధికి ఇది ఎంతో జనకరమేఅయినా నిధులు ఒక దేశం నుంచి మరో దేశం మారడానికి వీలు కలిగించినవి పెల్లడించింది

"చాలా పారిశ్రామిక దేశాలకు చెప్పుకోదగిన నిల్వలున్నాయి. నిధికి బంగారం భాగా కాలుగు 800 కోట్ల డాలర్లున్నాయి. ఇదిగాక ముఖ్యమైన పారిశ్రామిక దేశాలలో 650 కోట్ల డాలర్ల విలువకు ఆయా కరెన్సీలలో వున్నది అయితే వీటిల్లో ఎవరికైనా ఎప్పుడో ఒకసారి మిగులు పెల్లింపులలో చిక్కులు రావచ్చు. అందుకని అంతర్జాతీయ నిల్వను హెచ్చించేవిధి తీసుకోకపోతే కరెన్సీలను నిధినుంచి కాత్కాలికంగా ఉపసంహరించరాదు."

"నిధికి వచ్చే ఋణాలపై వడ్డీ ఒక పథకం ప్రకారం వుంటుంది ప్రస్తుతం ఇది 1½ శాతం వున్నది."

గంటివాడవద్ద సీలేరు డాం

సాంకేతిక సంఘం సముఖత

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, జనవరి 8: ఎగువ సీలేరు పై "డాం" నిర్మాణానికగల సాంకేతిక అవకాశాలు, ఖర్చు గురించి గుదిదర్శకులు పాగించిన ప్రణాళికా సంఘ పర్యుడు శ్రీ ఎ యన్. ఘోష్ నేడు ప్రాజెక్టు స్థలంవద్దనుంచి తిరిగి వచ్చారు.

ఆంధ్ర-ఒరిస్సాల మధ్య రాజీచేసేందుకు మధ్యవర్తిగా వియమించుడయిన ప్రణాళికా సంఘ పర్యుడు శ్రీ త్రివేదీ సలహా ఇచ్చేందుకు ప్రాథమిక నివేదిక రూపొందించే నిమిత్తం సాంకేతిక సంఘం గత నెలలో ప్రాజెక్టు స్థలానికి వెళ్లివున్నది.

గంటివాడవద్ద నిర్మాణం జరగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరుతున్నది. ఒరిస్సామాత్రం బలేరువద్ద డాం నిర్మించాలని సూచించింది.

సేనల సమాయత్తం

ఇండొనీషియా హెచ్చరిక

జకార్తా, జనవరి 8 హెచ్చార్కెన్, యాంకా యిరిగ డచ్ బలసేనలు గాలున్న యిరియన్ చుట్టూగల యిరిగ చిన్న ద్వీపాలలోను ఇండొనీషియా సేనలు దిగిపోయి ఏ క్షణాన్నైనా దాడికి సిద్ధంగా వుండమని జకార్తా రేడియో వీటిని హెచ్చరిక చేసింది

ఇంగ్లాండ్ గెలుపు

కింగుస్టాన్, జనవరి 8 మూడు రోజులుగా యిక్కడ జరుగుతున్న ఎమ్ సి సి, దక్షిణమండలాల క్రికెట్ పోటీలో ఇంగ్లాండ్ జట్టు 88 పరుగులతో విజయం చూరగొన్నది.

మనవాళ్లు — ఆలు

ముందే చెబుతున్నా-మా కంపెనీలో శెంప జాపేవుండవ్-కింద చేయాడి శెంప ఓ బుధవారంనాడు పరిచి."

కామన్వెల్తు దేశాల విద్యావ్యాప్తిసహకారం

న్యూఢిల్లీ, జనవరి 8:

కామన్వెల్తులోని అభివృద్ధిచెందుతున్న దేశాలలో విద్యా విస్తరణవల్ల ఉత్పన్నమయ్యే ఆర్థికసమస్యల పరిష్కారానికి పరస్పర సహకారావకాశాలగురించి కామన్వెల్తు విద్యావిషయిక సమావేశంలో ముఖ్యంగా చర్చిస్తారు. ప్రధాని శ్రీ నెహ్రూ ఈ సమావేశానికి గురువారంనాడు ప్రారంభోత్సవం చేస్తారు.

కామన్వెల్తు విద్యావిషయిక వ్యవహారాల విభాగం డైరెక్టరు శ్రీ విల్సన్, ఢిల్లీ నేడు విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఆర్థిక సహకారం ఏరూపం ధరించేదీ ఇప్పుడు తాను చెప్పలేనన్నారు. ఆ వివరాలు, సహాయం మిలిటరీ, పరిశ్రమలు, వ్యవసాయం రంగాలలో పెల్లడవుతాయని తెలిపారు. కామన్వెల్తు సహకారం అమలుజరిగే పాలసు శంగాలలోను జరిగిన కృషిని సమీక్షిస్తారని, ఈ పాలసీలు పాఠ్యాలర్ పిప్పలు, ఉపాధ్యాయ శిక్షణ, విద్యాశాఖ లేక పిల్చుంది, ఇతర రేటాలకు అధ్యాపకులను పంపడం, వీటిని గురించినవని వివరించారు.

సాంకేతిక పాఠ్యగ్రంథాలు, ఇతర పుస్తకాలు, పత్రికలు గురించి సహకారం జరుగగల అవకాశం వున్నదన్నారు. సాంఘికవిద్యలో సమన్వయ కృషి, గ్రామీణప్రజల విద్యాసమస్యలు గురించిన కృషి, విషయమై సమావేశం త్రీద్ద జరిపిస్తుందన్నారు. కామన్వెల్తు దేశాల విద్యావిపుణుల సమావేశాలు తరుచుజరిపితే సహకారాలు మరూ పరిశీలిస్తు వస్తున్నారు. దృశ్యశ్రవణవిద్యా పరికరాల వినియోగంపై దృష్టిసారుతుంది.

స్వామియైన తెల్ల నాగుపాము !

శృంగవరం, జనవరి 1 తూర్పు గోదావరిజిల్లా మల్లవరంలో శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి గ్రామపాము ఎంతమంది ముట్టుకున్నా కరువకుండా స్వామియై యున్నది. ప్రజలు పూర్వజ్ఞేయమునకు వెళ్లినట్లు వెళ్ల, "తెల నాగుమ" ముట్టుకొని, దున్నీ, కామకలర్పించి తృప్తిపడుతున్నారు.

మద్రాసు-హౌర్తేరు రైలుమార్గములో మల్లవరంస్టేషను వుంది. కాకినాడ తుని బస్సురూటులో కేంద్రంలోకు మల్లవరం 3 మైళ్లు. ప్రాంతీయులనేకు వింతలు విదర్శనములు చెలుతున్నారు.

స్వామియైన ఈ గ్రామకు ఆలయము నిర్మించుటకు నిర్ణయిస్తు మరుకుగా జరుగుచున్నవి. పలువురు దాతలు ప్రాంతీయులు విరాళములిస్తున్నారు.

శ్రీజీవితం
అచ్చటనున్నారో అచ్చట ఒకదేవత
అనియుండే ఓర్పుకు సహనానికి
అమ్మదేవతకూడా బలుపక్షపాతేలేదు
పాపులు పుణ్యులు
పరమాత్మలు అనుచోట
పాపులకు పుణ్యమిచ్చి
పుణ్యులకు పాపమిచ్చి
ఆమెనాడు ఏంచేస్తుందో ఆమెకేతెలియదు
శ్రీజీవితం చూడండి
విశ్వశాంతివారి
12-1-62 న ఆంధ్రదేశ మంతటా విడుదల...

Pongal Shopping
శుభప్రదమైన
సంక్రాంతి మహోత్సవము
మాయొక్క నూతన వస్త్రములను
ధరించి సంతోషంగా గడపండి.
అన్ని విభాగములందు క్రొత్త సమూనాలలో క్రొత్తరకములలో అనేకము ఉన్నవి
మీకుటుంబముతో నేడే తప్పక
విచ్చేయండి.
INDIA SILK HOUSE
192, MOUNT ROAD, MADRAS-2

అందరి సహకారం వాంఛిస్తాం

దినియా అధ్యక్షుడు పేరేవెల్లడి

కొచ్చిన్ డినియా-జనవరి 7: ప్రపంచంలోని ఏ మూలనుండి ప్రభావానికి లోనవకుండా అన్ని దేశాల ప్రజలతోను సహకార సంబంధాలు పెట్టుకోవటమే డినియా లక్ష్యం అని అధ్యక్షుడు పాశా పేరిత నేడు పిల్లడించారు.

పోలియట్ ప్రథమ ఉప ప్రధాని శ్రీ అలాబ్దుల్ మిరోయుతో కలిసి ప్రారంభించిన పోలియట్ వాణిజ్య పారిశ్రామిక ప్రదర్శనలో ప్రసంగిస్తూ శ్రీ పేరేస్ పై విధంగా అన్నారు.

మాలవ్యా శతజయంతి

హైదరాబాద్, జనవరి 8: ముదిన మోహన మాలవ్యా శతజయంత్యుత్సవము నిన్న హిందీ ప్రచారసభలో జరిగింది. శ్రీ వి. కె. విశ్వవిద్యాలయం సంస్థాపకుని సేవను ప్రశంసిస్తూ పలువురు ఉపన్యసించారు.

హైదరాబాద్, జనవరి 8: రాజకుమారి అమృత్ కౌర్ నిన్న బయలుదేరి ఢిల్లీ వెళ్లారు.

లిబర్టీ టాకీస్ ఫోన్ 8859. (మద్రాసు)
నేటి నుండి - శ్రీ వీడియోస్
శాంతినివాసం (తెలుగు)
ఎ. నాగేశ్వరరావు, దేవిక, కేలంగి, రాజబాబులతో అద్భుత నటించినది.

కావలెను

మా ప్రఖ్యాత రమ్ అలంకరణ సామగ్రికి జిల్లావారి స్టాకిస్టులు కావలెను. వివరములకు: మెనర్సు: రమ్ టాయిలెట్ వర్క్స్ 50, పెరుమాళ్ మొదలి వీధి, మద్రాసు-1.

సున్నపురాయి
97% అత్యుత్తమైన సున్నపురాయి కావలసినంత పరిమాణములో లభించును. రవాణా ఆంధ్రప్రదేశమందలి ద్రోణాచలం సమీపమున సున్నపురాయి స్టోన్ క్రషర్ తయారు చేయబడును.
వివరములకు:
AMBICA TRADING CO.,
Appa Building, PEAPALLY (Po)
Kurnool District.

పెండరు వోటేసు

శ్రీకాకుళం జిల్లా పరిషత్ యాజమాన్యములోనున్న కొండరి పాఠశాలలకు అవసరమైన "గాల్వనైజ్డ్ ఇండ్లిమెంటుల్" (తోట పనిముట్లు) సప్లయి చేయుటకు 25-1-62 నేడీ సా॥ 4 గంటలలోగా శ్రీకాకుళం జిల్లా పరిషత్ కార్యదర్శి వారికి చేరునట్లు పీలువేసిన టెండర్లు పంపగలరు.

టెండరు ఫారము, షరతులు కావలసిన ఇతర వివరములు పెద్యూలు రు. 3 (మూడు రూపాయిలు) చొప్పున జిల్లా పరిషత్ కార్యదర్శివారికి దుబియార్డరు ద్వారా పంపి పొందవచ్చును. టెండరు తదితర ఫారములలో పంపిన వెల్లడి కాదను.

ఇతర విషయములు పరిషత్ కార్యాలయములో ఆఫీసు వేళలో పోగట్టి చేసి తెలిసికొనవచ్చును.

(సం) ఎస్. కృష్ణమూర్తి,
సెక్రటరీ,
జిల్లా పరిషత్ ఆఫీసు, శ్రీకాకుళం.

బహిరంగ వేలము

గుంటూరు జిల్లా, తెనాలి తాలూకా, చినరావూరు గ్రామములోని శాస్త్రి పెన్ పర్చు ప్రొప్రయిటరు శ్రీ విష్ణుభొట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి, గవర్నమెంటు వారికి చెల్లించవలసిన లోను బాకీ చెల్లించనందున, వారి తాలూకు యీ దిగువ తూచబడిన ఆస్తిని 15-1-62 తేదీన ఉ॥ 11 గంటలకు శ్రీ తెనాలి తహశీలుదారువారు చినరావూరు గ్రామములో బహిరంగముగా వేలము జేసెదరు గాన, పాటపాడగోరువారు పాల్గొనవలసినదిగా కోరడమయినది.

1. చినరావూరు — పం. నెం. 232 — కార్డు 8, బ్లాకు 6 — ఎకరాలు 0-13 సెం. రెండు అంతస్థుల డాబాతో.
2. చినరావూరు — పం. నెం. 228 — కార్డు 8, బ్లాకు 6 — ఎకరాలు 0-05 సెం. ఓక డాబా.

(సం) యస్. వి. గురుసాధరావు,
తహశీలుదార్, తెనాలి.

ది పిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
రిజిస్టర్డు ఆఫీసు: స్టీల్ హౌస్, 4వ అంతస్తు, దివ్ సేవాదోడ్డు, బొంబాయి-1.
స్టీమర్స్/మద్రాసు
S.S. "ముసఫారీ"
పై నౌక ప్రయాణీకులతో, సింగపూరు, పోర్టు క్లాంగ్, పెనాంగులనుండి కాకినాడ వస్తున్నదనుటకు 11-1-62 తేదీ ఉదయం 6 గంటలకు వస్తు, మద్రాసునకు 12-1-62 తేదీ ఉదయం 7 గంటలకు చేరుకొనగలదు. నౌక రేవు చేరగానే ప్రయాణీకులు నౌకనుండి దింపబడుదురు. మద్రాసు ప్రయాణీకులు కార్డు తీసుకొనుటకు దిగెదరు. ఏజంట్లు:
కే. పి. వి. పీర్ మహమ్మద్ రావుదర్ అండ్ కంపెనీ,
41, లింగిశెట్టివీధి, మద్రాసు-1.
ఫోను: 22761 తంతి: "SHIPINDIA"

మొజాంబిక్ లో భారతీయుల ఇక్కట్లు

నిర్బంధితుల వివరాలు: పోర్చుగల్ నిరాకరణ

లండన్, జనవరి 8: పోర్చుగల్ తో భారతదేశపు రాయబార సంబంధాలు లేనందున, మొజాంబిక్ లో స్వాధీనం చేసుకోబడ్డ భారతీయుల వివరాల నిమిత్తం భారతదేశం వైట్ హాల్ (బ్రిటన్)ను సమాచారం కోరినందుకు కోరిందట. కాని ఆ వివరాలను పోర్చుగల్ ఇంతవరకూ వైట్ హాల్ కు తెలియజేయలేదట.

మొజాంబిక్ లోగల బ్రిటిష్ దౌత్య కార్యాలయం పోర్చుగల్ నుంచి సమాచారం అక్కడకు గానీ, నేరుగా భారత్ లోని బ్రిటిష్ హైకమిషన్ ద్వారా భారత్ కు తెలియజేయబడుతుందని; కామన్వెల్త్ సంబంధాలశాఖ భారత ప్రభుత్వానికి తెలియ చేసినప్పటికీ; అలాంటి సమాచారం రోజీ యింకా వచ్చలేదు.

ఇకే బ్రిటిష్ దౌత్యకార్యాలయం మొజాంబిక్ లో, 1800 మంది భారతీయులు నిర్బంధింపబడ్డారని తెలుసుకున్నట్టు. కాని వీరిలో యెందరు నిర్బంధంలో వున్నారో ఎలాంటి నిర్బంధంలో వున్నారో, ఎవరెవరు భారత్ కు తిరిగి రాదలచివున్నారో అనే వివరాలు తెలుసుకునే ప్రయత్నాలు ఇంతవరకూ నిష్ఫలమైనవనే అనుకోవలసి వస్తున్నాయి. మకావోలోను అంగోలాలోను చాలా కొంచెమంది భారతీయులేవున్నారని తెలుస్తున్నది.

ఇకే అక్కడి భారతీయుల అప్పగింత విషయమై కూడా భారత్ సమాచారాన్ని కోరుతున్నది.

లండన్ లో గోవాలీగ్ రద్దు

లండన్, జనవరి 6: గోవా విముక్తి లక్ష్యంగల ఆదరణీయ సందర్భంగా యిక్కడ జరిగిన విందులో గోవా లీగ్ కార్యదర్శి శ్రీ జాకోబ్ కాలీ "గోవా విముక్తితో గోవా లీగ్ కర్తవ్యం పెరగలేదు. దీనివలన యింకేదీ" అని ప్రకటించారు.

దక్షిణ సిలన్, ఆఫ్రికా మున్నగు దేశాల దౌత్యప్రతినిధులు యీ విందుకు హాజరయ్యారు.

శ్రీ జాకోబ్ వచ్చేవారం గోవా వెళ్తారు.

గోవా రిపబ్లిక్ కోరడం గోవన్లపట్ల ద్రోహం

న్యూఢిల్లీ, జనవరి 8: "గోవా ప్రజలు తమనుతమే తాము నిర్ణయించుకోగలరు. వారికోసం ప్రత్యేక రిపబ్లిక్ కావాలని కోరడం వారిపని" అంటూ గోవా రిపబ్లిక్ కోరేవారిని వుద్దేశించి, తూర్పు ఆఫ్రికా గోవాలీగ్ వైయక్త కార్యదర్శి హెచ్చరించారు.

శ్రీ పింటో తనకు ప్రధాని నెహ్రూ గోవా పరిరక్షణనిమిత్తం చేసిన ప్రకటనపై సంపూర్ణ విశ్వాసం వుందన్నారు.

గోవా రిపబ్లిక్ కావాలని కోరేవారు గోవా ప్రజలకు ద్రోహం చేస్తున్నారనీ, పాల్గొన్నారు కుతంత్రంలో యిరుక్కుంటున్నారని ఆయన హెచ్చరించారు.

నేపాల్ లో తిరుగుబాటు

మహేంద్రరాజు ఆరోపణలు

కాట్మండు, జనవరి 6: తన రాజకీయ ప్రత్యర్థులు విదేశీ కిరణ్యంలో వుంటూ, నేపాల్ లో అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, దేశద్రోహులైన వారి విషయమై నేపాల్ ప్రజలు అత్యంత జాగరూకులై వుండాలని; దేశభక్తే నేపాల్ స్వాతంత్ర్యం, సార్వభౌమాధికారాలతోబాటు అభివృద్ధికూడా మన దేశద్రోహుల చేతుల్లో కుదువ పెట్టే వస్తువులుగా అవుతాయని, దేశమంతటికీ విన్నవించి, నేపాల్ అంటూ వుండదని నేపాల్ రాజు మహేంద్ర విన్నవించారు.

పంచాయతీరాజ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, విదేశీ కిరణాలు చిమ్మిన దేశద్రోహుల (రాజకీయ ప్రత్యర్థి పార్టీల) కార్యకలాపాలు దేశ భద్రతకే ప్రమాదమని ప్రజలు గుర్తించారని, అందుకనే నేడు 1960 డిసెంబరు 15 న కట్టి అర్థరాత్రి తీసుకొని కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని రాజు మహేంద్ర చెప్పారు.

తన ప్రత్యర్థులకు కిరణ్యమిచ్చిన విదేశం పేరును రాజు మహేంద్ర పేర్కొనలేదు. కాని ఆయన దేశద్రోహులని పేర్కొన్నది భారత్ లో తిలు దాచుకొన్న జనరల్ సుబ్బా ప్రభృతులని స్పష్టము.

శ్రీ కొయిరాల ప్రభుత్వంలో జనరల్ సుబ్బా ఉప ప్రధానిగా వుంటూ రాజు మహేంద్ర సర్వస్వాన్ని పదవీచ్యుతుడై భారత్ కు వచ్చి తిలు దాచుకున్నారు.

'సోవియట్ యూనియన్ శిఖరం'

మాస్కో, జనవరి 6: ఇప్పటివరకు పబ్లిక్ శిఖరంగా వ్యవహరించబడుతూ వచ్చిన "పబ్లిక్ శిఖరం" పేరును సోవియట్ యూనియన్ శిఖరంగా మార్చినట్లు తెలిసింది.

సోవియట్ యూనియన్ లో అత్యున్నతమైన యీ శిఖరం పామీర్ పర్వత శ్రేణిలో సోవియట్ మధ్యాసియాలోని తాజిక్ సోవియట్ రిపబ్లిక్ లో వుంది. దీనిఎత్తు 7945 అడుగులు.

అపస్మారకుటమి శాంతికి ఢిల్లీలోని యమునానదీతీరంలో 700 మంది వేదపండితులు, పురోహితులు మహాయజ్ఞం చేస్తున్న దృశ్యం. ఈ యజ్ఞంలో గాయత్రీమంత్రాన్ని 30 లక్షల సార్లు జపించారు. సోమా 1100 పార్లు ఋక్కులు కల్పించారు, సూర్యదేవునికి 11 లక్షల పార్లు అర్ఘ్యంతో కానిస్తును అర్పించారు. మహాభారత, రామాయణ పురాణపఠనం జరిగింది.

శాంతిలోగం

ఓటమి నివారణకు దక్షిణమండల కృషి

ఎమ్. సి. సి. 2 కు 192 డిక్లేర్: నజారెత్ చే 57 పరుగులు

కెంగ్సుటూన్, జనవరి 8

ఎమ్. సి. సి. దక్షిణమండలం క్రికెట్ పోటీలో నేడు - చివరి రోజు - దేశీయజట్టు కొంత వంకటస్థితిలో పడింది.

ఉదయం ఎమ్.సి.సి. (ఇంగ్లండు) రెండవ ఇన్నింగ్స్ లో రెండు వికెట్లకు 192 పరుగులు గావించి 'డిక్లేర్' చేసింది. దరిమిలా దక్షిణమండలం రెండవ ఇన్నింగ్స్ వికెట్లు రెండు 19 పరుగులకే పడిపోయినవి. లంచ్ వేళకు రెండు వికెట్లకు 61 పరుగులు చేసింది.

దక్షిణమండలం జాయకుడు శ్రీ జయసింహ 18 పరుగులకే ఔట్ అయినాడు.

అప్పటి స్కోర్లు:

ఎమ్. సి. సి.: మొదటి ఇన్నింగ్స్—192.

దక్షిణమండలం: మొదటి ఇన్నింగ్స్—182.

ఎమ్. సి. సి.: రెండవ ఇన్నింగ్స్—రెండు వికెట్లకు డిక్లేర్ చేయగా 192.

పుల్లార్ (సి) జయసింహ (బి) ప్రసన్న 72.

రసెల్ (బి) కాలీబ్ ఖాన్ 25.

ఎమ్. జె. కె. స్మిత్ (ఔట్ కాలేదు) 67.

జెన్ట్లర్ (ఔట్ కాలేదు) 41.

ఎక్స్ట్రాలు—ఎదు

మొదటి వికెట్ 40 పరుగులకు, రెండవ వికెట్ 158 పరుగులకు పడినవి.

దక్షిణమండలం: రెండవ ఇన్నింగ్స్—రెండు వికెట్లకు 19.

జయసింహ (బి) ప్రసన్న 18.

సుబరత్ (ఔట్ కాలేదు) 6.

కెల్లియప్ప (సి) విల్సన్ (బి) ప్రసన్న 0.

మొదటి వికెట్ 19 పరుగులకు, రెండవ వికెట్ కూడా 19 పరుగులకే పడినవి.

లంచ్ వేళకు దక్షిణమండలం రెండు వికెట్లకు 61 పరుగులు గావించింది. సుబరత్ 37 పరుగులు, జగన్నాథ్ 10 పరుగులు చేసి ఔట్ కాలేదు.

మద్రాసు కెప్టెన్ శ్రీ ఎస్. పాణి (కలకత్తా) శ్రీ గోపాలకృష్ణ (మద్రాసు) కెప్టెన్లుగా వ్యవహరించినవారు.

ఈ పోటీ కాగానే ఈ పాయంకాలమే ఎమ్.సి.సి. జట్టు మద్రాసుకు బయలుదేరి వెడుతుంది. భారత్ జట్టు పేర్లు తొమ్మిదవ తేదీన ప్రకటించబడును తేది.

బెస్ట్ ఇండీస్ లో పర్యటించగల భారత్ క్రికెట్ జట్టు పేర్లను 16 వ తేదీన ప్రకటిస్తారు.

ఆజట్టు జనవరి 31 వ తేదీన వెస్ట్ ఇండీస్ కు బయలు దేరుతుంది. ఫిబ్రవరి మూడవ తేదీన వెస్ట్ ఇండీస్ చేరుతుంది. మొదటి మ్యాచి కోల్కతాలో ఆరవ తేదీన జరుగుతుంది.

ఆంధ్ర పోలీస్ ఓటమి

రోవర్స్ కిప్ ఫైనలుకు మోహన్ బగన్ రాక

బొంబాయి, జనవరి 7: నేడిక్కడ రోవర్స్ కప్ ఫుట్ బాల్ టోర్నమెంటులో నిరుటవిజేతలు ఆంధ్రప్రదేశ్ పోలీసులను కలకత్తా జట్టు మోహన్ బగన్ 2-1 గోలులతో ఓడించి ఫైనల్సులో అడుగుపెట్టింది.

అన్ని గోలులూ పోటీ మొదటిభాగంలోనే సాధించబడినవి.

20 వ నిమిషంలో ఆంధ్ర సెంటర్ ఫార్వర్డ్ ఎడ్వర్డ్ గోలుచేశాడు. 24 వ నిమిషంలో ఒకగోలు, మొదటి భాగం చిట్టచివరి నిమిషంలో మరొక గోలు కొట్టి ఔట్ డిఫెన్స్ సాధించారు.

విశ్వవిద్యాలయ పోటీ ఫలితాలు

ముష్టియుద్ధం, టెన్నిస్

పూణా, జనవరి 7: నేడిక్కడ పూణా మైసూరు అంతర్విశ్వవిద్యాలయ ముష్టియుద్ధం పోటీలలో బొంబాయివరుసగా ఐదవసారి ఛాంపియన్ షిప్ సాధించింది పంజాబ్, మద్రాసులు ద్వితీయస్థానాన్ని పంచుకొన్నవి.

టెన్నిస్ లో నేడు మద్రాసు అణ్ణామలైను 8-0 క్యూలీలలో ఓడించి దక్షిణమండల అంతర్విశ్వవిద్యాలయ ఫైనల్సులో చేరుకొన్నది.

హాలెండు పై ఆస్ట్రేలియా గెలుపు

హాకీపోటీల ఫలితాలు

అహమ్మదాబాద్, జనవరి 7: ఇక్కడ రెండు రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ హాకీ పోటీలలో నేటి క్యూలీల ఫలితాలిని (మొదట పేర్కొన్న జట్టు గెలుపొందినట్లు.)

ఆస్ట్రేలియా: హాలెండు 8-1 గోలులు.

మలయా (ఈ జట్టులో భారతీయులే శిక్షణపొందిన భారతీయ సంతతి వారు పెక్కుమంది కలరు): ఇండోనేషియా 4-0.

పాకిస్థాన్: సంయుక్త అరబ్ రిపబ్లిక్ 5-2.

ఈ టోర్నమెంటులో యింకా భారత్, జర్మనీ, న్యూజిలాండ్, జపాను జట్లుంటున్నవి.

తూర్పు కృష్ణా ఆటల పోటీలు

మొవ్వ, జనవరి 8: తూర్పు కృష్ణా అవనిగడ్డ తాలూకాలోని ఉన్నతపాఠశాలల విద్యార్థుల ఆటలపోటీలు మొవ్వపరిషత్ హైస్కూలులో జరిగినవి. కపిలేశ్వరపురం పరిషత్ పట్టణాలు, మొవ్వ పంచాయతీ అధ్యక్షులవారు శ్రీ కుండెడ వెంకటేశ్వరరావు జాతీయపతాకా విష్కరణము గావించి ఆటలపోటీలు ప్రారంభించారు.

వివిధ పోటీలలో యీ క్రింది పాఠశాలలవారు గెలుపొందారు.

ఉపాధ్యాయులు:—

1. బాలికలు: పరిషత్ హైస్కూలు, కోడూరు—విన్నర్సు, మొవ్వ—రన్నర్సు.
2. బాయ్ట్ మెంటన్: పరిషత్ హైస్కూలు, కోడూరు—విన్నర్సు, మొవ్వ—రన్నర్సు.
3. టెన్నికాయిట్: పరిషత్ హైస్కూలు, కోడూరు—విన్నర్సు, పరిషత్ హైస్కూలు మొవ్వ—రన్నర్సు.

విద్యార్థులు:

1. బాలికలు: పరిషత్ హైస్కూలు, కోడూరు—విన్నర్సు, మొవ్వ—రన్నర్సు.
2. బాయ్ట్ మెంటన్: పరిషత్ హైస్కూలు, కోడూరు—విన్నర్సు, ఆవనిగడ్డ—రన్నర్సు.
3. టెన్నికాయిట్: పరిషత్ హైస్కూలు, కోడూరు—విన్నర్సు, ఆవనిగడ్డ—రన్నర్సు.

విద్యార్థులు: వీలియర్సు

1. బాలికలు: పరిషత్ హైస్కూలు, మొవ్వ—విన్నర్సు, యస్. ఆర్. హైస్కూలు, పల్లపల్లి—రన్నర్సు.
2. బాయ్ట్ మెంటన్: పరిషత్ హైస్కూలు, కోడూరు—విన్నర్సు, గొరిపేనిపాలెం—రన్నర్సు.
3. టెన్నికాయిట్: యస్. ఆర్. హైస్కూలు, పల్లపల్లి—విన్నర్సు, పరిషత్ హైస్కూలు, కోడూరు—రన్నర్సు.

సింహళం సమ్మెలో రాజకీయ లక్ష్యాలు

ప్రధానమంత్రి శ్రీమతి బండారనాయకే వెల్లడి

కొలంబో, జనవరి 7: సింహళంలో జరిగిన సాధారణ సమ్మె రాజకీయ లక్ష్యం కలిగివుందనీ, ఆ సమ్మె దాదాపు పూర్తి విఫలం పొందటంవల్ల కార్మికులకు అత్యధిక సంఖ్యాకులకు ప్రభుత్వంలో విశ్వాసం ఉన్నట్లు స్పష్టమైందని శ్రీలంక ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే అన్నారు.

సమ్మెజరుగుతున్న కొలంబో నగరం నుండి వేలకొలదు ఉపసంహరించుమని కోరటమే సాధారణ సమ్మె లక్ష్యమని అంటూ ఈ అనుచిత కార్యక్రమాన్ని ప్రభుత్వం అంగీకరించజాలదని ఆమె పిల్లడించారు.

సాధారణ సమ్మెనోటీసు లేకుండా ప్రారంభమైందనీ, గురువారం ఉదయం సిలోన్ రేడియో సాంకేతిక బృందం పని మానివేయటానికి విస్మయించారనీ, ట్రాన్సమిటర్లను వెడగొట్టటం కూడ జరిగిందనీ, ఈ ఘటన వల్ల కార్మిక జాతులకు అంతర్యాన్నీ అలాగే దేశ పరిధిని పెల్లడిస్తున్నదనీ ఆమె అన్నారు.

ప్రభుత్వాన్ని ఒలవరిచేందుకు కొందరు ప్రజలూ కార్మికులూ అభినందించారు.

కార్మిక పరిస్థితులు ఏ మాత్రం సంతృప్తికరంగాలేవనీ, పరిస్థితులు మెరుగు చేయటానికి ప్రతివారూ కృషి పడవలసేకుండా కృషి చేయాలనీ ఆమె అన్నారు.

గత శుక్రవారంనాడు తిరుకోణమలో పనికి హాజరు కానివారికి ఒక రోజు జీతం కోసివేస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

వాల్మీకిగుడి బావిలో బాలికల శవాలు

అమృతసర్ లో సంఘటన

అమృతసర్, జనవరి 8: శ్రీ నిరంకారీ లాహోరీ గేటు ప్రాంతంలో వాల్మీకి వీధిలో గల వాల్మీకి దేవాలయం పెద్దగేటు వద్ద గల బావిలో మూడు బాలికల శవాలను కనుగొని వెలికి తీసిన పోలీసులు యీ విషయమై దర్యాప్తు జరుపుతున్నారు.

దుర్మరణమైన ఆ ముగ్గురు కూడ జవబాలికలని— ఆరేళ్ళ ప్రాయంలో గల వారి పేర్లు ఉషా, కాంతీ, దర్శనా అని తెలిసినట్లు. ఈ బాలికలు మునుగు తప్పిపోయారని జనవరి రెండో తారీఖున ఫిర్యాదు చేయగా పోలీసుల అన్వేషణ యీ విషాద సత్యాన్ని కనుగొన్నది.

రాష్ట్ర బాలభటుల వార్షిక సమావేశం

వరంగల్లులో ప్రారంభం: కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ విజ్ఞప్తి

వరంగల్లు, జనవరి 8

ఆంధ్రప్రదేశ్ భారత్ బాలభటుల, సేవికల మూడవ వార్షిక సమావేశం నిన్నను ఇక్కడికి సమీపంలోవున్న హనుమకొండ సర్వార్థ సాధక ఉన్నతపాఠశాలభవనం ఆవరణలో ఆరంభమైంది. రాష్ట్రంలోని 20 జిల్లాలనుంచివచ్చిన సుమారు రెండు వేలమంది బాలభటులు, గైడ్సు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

చీఫ్ కమిషనర్, రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేసారు. బాలభటులు, సేవికలు ఒకరికొకరు కలుసుకొని, అర్థం చేసుకోవడానికి ఇలాంటి వార్షిక సమావేశాలు పరోక్షంగా పనికలవన్నారు. పమ్మెల్సర్, పేద అశక్త లాంఛిటోద్యమం లక్ష్యాలలో వున్నాయన్నారు. ఎక్కడా పరిధిలో ప్రస్తుతి చెందిన వరంగల్లులో పేదా పేరుమైన బాలభటులు దేశాభివృద్ధికి పమ్మెల్యతతో కృషి చేయగలరని నే నమ్మకం వ్యక్తంచేశారని కోరారు.

పదవులకు గౌరవాలకు ప్రాకులాడకుండా పేదలపట్ల దృక్పథాన్ని ప్రజలలో ప్రవేశపెట్టేందుకు సమాజ సేవ కృషి చేయాలని శ్రీ పాయ్ కోరారు. గ్రామాలను పరిశుభ్రంచేయటం, గ్రామ పంచాయతీల ప్రచారం, సహకార కార్యక్రమాల మొదలగు పెక్కుకార్యక్రమాలలో గ్రామస్థులు తమ విశ్రాంతి సమయాల్లో కృషి చేసేటట్లు దూడాలని వారు సమాజ సభలో కోరారు.

కోసీ, బిహార్ రాష్ట్రంలోని తిరిగిన కార్యక్రమాలలో జిల్లా నిర్వహించిన శిక్షణ శిబిరాన్ని శ్రీ పాయ్ అభినందించారు.

ఉత్సవ సంరంభంలో వారికి సమాజ కన్వీనర్, స్వామి హరిహరానంద వందన సమర్పణ స్వాగతమిచ్చారు.

గ్రామ ప్రజల సహకారం

సమస్యల బాధ్యతపై ప్రధాని నెహ్రూ హితవు

పాట్నా, జనవరి 7: పంచాయతీ సమితులు చిట్టచివర గ్రామంలోని ప్రతిఒక్కరి అవసరాలను తీర్చే బాధ్యతను తీసుకోవాలని అభిప్రాయం గ్రామస్థులకు అని అనారోగ్యం, నిరుద్యోగం తదితరాలు ఇబ్బందులుపట్ల ఓపికగా నిలబడాలని ప్రధాని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు. ప్రధానమంత్రి శ్రీమతి సిరిమావో బండారనాయకే అన్నారు.

పమ్మెజరుగుతున్న కొలంబో నగరం నుండి పేలలను ఉపసంహరించుమని కోరటమే సాధారణ సమ్మె లక్ష్యమని అంటూ ఈ అనుచిత కార్యక్రమాన్ని ప్రభుత్వం అంగీకరించజాలదని ఆమె పెల్లడించారు.

సాధారణ సమ్మెనోటీసు లేకుండా ప్రారంభమైందనీ, గురువారం ఉదయం సిలోన్ రేడియో సాంకేతిక బృందం పని మానివేయటానికి విస్మయించారనీ, ట్రాన్సమిటర్లను వెడగొట్టటం కూడ జరిగిందనీ, ఈ ఘటన వల్ల కార్మిక జాతులకు అంతర్యాన్నీ అలాగే దేశ పరిధిని పెల్లడిస్తున్నదనీ ఆమె అన్నారు.

ప్రభుత్వాన్ని ఒలవరిచేందుకు కొందరు ప్రజలూ కార్మికులూ అభినందించారు.

కార్మిక పరిస్థితులు ఏ మాత్రం సంతృప్తికరంగాలేవనీ, పరిస్థితులు మెరుగు చేయటానికి ప్రతివారూ కృషి పడవలసేకుండా కృషి చేయాలనీ ఆమె అన్నారు.

గత శుక్రవారంనాడు తిరుకోణమలో పనికి హాజరు కానివారికి ఒక రోజు జీతం కోసివేస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7; అంగ్లంలో వార్తలు: ఉ॥ 8. మ॥ 1-30; సా॥ 6; రా॥ 9]

బుధవారం, జనవరి 10

హైదరాబాద్ (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం: అందాల్ తిరుప్పావై 6-35 భక్తిరంజని 6-55 కార్యక్రమ వివరణ 7-15 సంగీత శిక్షణ 7-30 వి. బాలమ్ప్రబంధ్యాణ్య భాగవతర్ 8-15 హిం. వా. 8 30 హిందూస్థానీ సంగీత శిక్షణ

మ॥ 10-25 క్రికెట్ సమాచారం 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికులకు (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం 1-30 మొహమ్మద్ పటేల్: తుమ్రీ, దాద్రా 2-00 హైదరాబాద్ నిలయ 2-10 ఉ. వా. 2-30 నిలయ 2-30 క్రికెట్ సమాచారం 3-35 వాతావరణ సూచన

సా॥ 5-50 క్రికెట్ సమాచారం 6-00 పౌనిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 కడలు కార్యక్రమము (ఉర్దూ) 7-15 అదాన్ ప్రదాన్: త్యాగరాజ శ్రీరామ్ ప్రపంగం (హిందీ) 7-30 శ్రోతలు కోరిన పాటలు 8-00 ఆకాశవాణి పంకజ్ పాటికి (మద్రాసునుండి రిలే) 8-30 గేయకావ్యాలు 9-15 ఉ. వా. 9-30 ఢిల్లీ నుండి రిలే 10-00 కుర్ దాపూడ్: తబ్లా 10-15 మొహమ్మద్ పటేల్: తుమ్రీ, దాద్రా 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాదు (బి)

(60.12 మీటర్లు)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎకలె

8-00 ఎ కలె

(42.02 మీటర్లు)

మ॥ 10-25 ఎ కలె 12-10 క్రికెట్ హుస్సేన్ జాహెద్: కాశ్మీరీ 12-30 ఎ కలె 2-00 /వి. కాలకు బ్రహ్మాణ్య భాగవతర్ 2-30 ఎ కలె 3-35 వాతావరణ సూచన 3-50 ఎ కలె

(60.12 మీటర్లు)

సా॥ 6-00 ఎ కలె 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఎ కలె 9-15 సంగీత పాటికి గీతాలు 9-30 ఎ కలె 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే). 6-55 ప్రసార తరంగిణి, 7-15 సంగీత శిక్షణ, 7-30 హైదరాబాద్ కలె, 8.15 హిం. వా. 8-30 ప్రసారసమాప్తి.

మ॥ 10.25 క్రికెట్ సమాచారం, 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి రిలే), 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండి రిలే), 1-30 మూసీకొండ కథలు జేవి, 2-10 క్రికెట్ సమాచారం, 5-35 వాతావరణ సూచన.

సా॥ 6-00 పౌనిక ప్రకటనలు, 6 05 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 బొమ్మరిల్లు పాటలు, 7-45 లలిత సంగీతం 8.00 పాటికి (మద్రాసునుండి రిలే), 8-30 ఆకాశవాణి వాద్యబృందం, 8-45 చిన్నహిత సంగీత సంప్రదాయాలు, 9-15 లలిత సంగీతం, 9-30 (ఢిల్లీ నుండి రిలే), 10.00 మూసీకొండ కథలు జేవి, 10-30 ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 సుంకళ్ గానం 6.50 తుడి ప్పాడలీ కలి 7.00 వాద్యగోష్ఠి 7-10 శ్రీ కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 ఉ. వా. 7.30 కెంబై వైద్యనాథ భాగవతర్ 8-00 సుస్వరగీతం.

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 మధ్యాహ్న వాణాళాలకు (తమిళం) 1-00 పెణ్ణులగం 1-30 గానసుధారి 1 40 హిం. వా. 1-50 గీతమంజరి 2-00 ఉ. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళం) 3.40 వాతావరణ సూచన.

సా॥ 5-30 వి. పద్మావతి: వీణ 6-05 ప్రాంతీయ కెయిదికళ్ 6-15 గ్రామస్థులకు (తిరుచ్చిరాపల్లి రిలే) 7-15 తమిళ వా. 7-30 ఓగుం పొవుం తూపక్కు (తమిళం) 7.45 పెరియాళ్వార్: సంగీత రూపకం 8-00 టి. కుక్కిణి 8-30 వి. హరిహర అయ్యర్ 9-00 భక్తి పాటలు 9-30 అపూర్వ కథ 9.45 వి. . సు బ్రహ్మణ్యం: వాదస్వరం 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు (బి)

(211.8, 49.80 మీటర్లు)

ఉ॥ 6-45 మద్రాస్ ఎ కలె, 7-15 వాద్యగోష్ఠి, 7-30 ఎ కలె.

(211.8, 41.82 మీటర్లు)

మ॥ 10-25 క్రికెట్ సమాచారం, 12-35 మద్రాసు ఎ కలె, 1-00 కదంబం, 1.40 గీతమంజరి, 2.00 క్రికెట్ సమాచారం, 3-30 విరాసు సంగీతం, 3-45 క్రికెట్ సమాచారం.

(211.8, 60.98 మీ)

సా॥ 5 30 పాశ్చాత్య సంగీతం, 5-50 పౌనిక ప్రకటనలు (ఆంగ్లం) 6-05 ఎ కలె, 6-15 కార్యక్రమ వివరణ (తమిళము, 6-30 కదంబం, 7-15 బృంద గానం, 7-30 రాగవిళక్కం, 7-45 రామాయణ పాత్రస్తుతి, 8-00 అకాశవాణి పాటలు, 8-30 ఎకలె. 9 25 వాద్య సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రిలే, 10-00 పాశ్చాత్య సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

మార్కెట్ ధరలు

హైదరాబాద్

హైదరాబాద్, జనవరి 8:

శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉప్పుగూడ హైదరాబాదు.

1. నువ్వులియ్యం	68/84
2. కొద్దులియ్యం	48/50
3. అక్కులియ్యం	49/52
4. ప

పశుగణాభివృద్ధి పథకం ఏదైనా ప్రభుత్వం ఆమోదిస్తుంది

గన్నవరంలో పశువీర్యసేకరణ కేంద్రాన్ని ప్రారంభిస్తూ మంత్రి శ్రీ నరసింగరావు ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రత్యేక ప్రతినిధి)

విజయవాడ, జనవరి 7: మన పశుసంపద అభివృద్ధి కుద్దేశించిన ఏ పథకానైనా ప్రభుత్వము ఆమోదిస్తుందనిరాష్ట్రపశుగణాభివృద్ధి శాఖామాత్యులు శ్రీ ఎం. నరసింగరావు నేడు చెప్పారు.

ఇక్కడికి 12 మైళ్లలో నిన్న గన్నవరంలో 'కేంద్రీకృత పశువీర్య సేకరణ కేంద్రాన్ని' ప్రారంభిస్తూ మంత్రి శ్రీ నరసింగరావు పశుగణాభివృద్ధికి ప్రభుత్వము మంజూరుచేసిన వివిధ పథకాలను పేర్కొన్నారు. రాష్ట్రంలో పశుపోషణ ప్రమాణాన్ని మెరుగుపరచటంలో ప్రభుత్వం మంజూరుచేసిన పథకాలు తోడ్పడగలవని ఆశిస్తున్నానన్నారు. ప్రసిద్ధిచెందిన ఒంగోలు జాతిపశువులు అంతరిస్తున్నాయనే ఆందోళనను వెలిబుచ్చారు. 'ఒంగోలు జాతిపశువుల పరిరక్షణకు ప్రాముఖ్యమైన చర్యలన్నీ తీసుకోవలసిన అవసరాన్ని కొట్టివేయ్యలేనన్నారు.

ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహించిన పశుగణాభివృద్ధిశాఖ డైరెక్టరు శ్రీ పి. ఎం. ఎన్ నాయుడు మాట్లాడుతూ, మేలుజాతి పశువుల 'వీర్యసేకరణ కేంద్రం' ఒకటి పనిచేస్తున్నదిన్నారు. త్వరలో యిలాంటి కేంద్రాలు వరంగల్‌లో ఒకటి, విశాఖపట్నంలో ఒకటి ప్రారంభింపబడుతుందని, కాయలసీమ జిల్లాలకుగాను విడిగ కేంద్రాన్ని తిరుపతిలో నెలకొల్పుతామనీ, ప్రతిరెండు జిల్లాలకు ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం తృతీయ ప్రణాళిక లక్ష్యమని శ్రీ నాయుడు చెప్పారు.

మన దేశంలోని ద్వితీయ పశువీర్య సేకరణ కేంద్రానికి ఇక్కడి ఆంధ్రప్రదేశ్ పురపాలక, పశుసంవర్ధకశాఖల మంత్రి శ్రీ ముండ్రుముల నరసింగరావు విన్న ప్రారంభోత్సవంజరిగింది. మొదటి కేంద్రాన్ని హైదరాబాదులో నెలకొల్పారు.

ఈ సంవత్సరం విశాఖపట్నం, వరంగల్లులలోను, తర్వాత సంవత్సరం తిరుపతిలోను యీలాటి కేంద్రాలను స్థాపించనున్నట్లు అధ్యక్షత వహించిన పశుసంవర్ధకశాఖ డైరెక్టరు శ్రీ పి. యం నాయుడు తెలిపారు.

ఒంగోలుజాతి పశువులను జాగ్రత్తగా కాపాడి, అభివృద్ధి చేయవలసినదిగా రైతులకు మంత్రి విజ్ఞప్తిచేశారు. విజయవాడలో పాలపొడి ఫ్యాక్టరీ నెలకొల్పనున్నందున యీప్రాంతంలో పశువులు బాగా అభివృద్ధి చెందవలసి ఉన్నదనీ, రైతులు యిందుకు కృషిచేయాలనీ అయన కోరారు.

ఈ కేంద్రంలో 16మురాజాతివి త్రివపు కోడెలు, 8 ఒంగోలు ఆబోతులు ప్రస్తుతం ఉంటాయి. వీటిమంచి వీర్యాన్ని సేకరించి సుమారు, కృష్ణాజిల్లాలలోని కేంద్రాలన్నిటికనీ, పశ్చిమగోదావరి జిల్లాలోని కొన్ని కేంద్రాలకు పంపరా చేస్తారు. ముఖ్యముగా 5వ ముఖ్య కేంద్రాలకు, మరికొన్నిటికి ఉప కేంద్రాలకు పరిపరాచేస్తారు. ఈ కేంద్రాలలో విసుమారు 75 వేల ఆవులకు, 3 లక్షల గేదలకు ఉపయోగిస్తారు.

ఈ కేంద్రానికి బుద్ధివరం గ్రామస్థులు మూడు ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చారు. అందులో దాదాపు వేల విలువగల భవనాలను ప్రభుత్వం నిర్మించింది. దాదాపు వేల విలువగల పాంతరికి, తదితర పరికరాలను కొన్నారు.

ఇలాంటి కేంద్రాన్ని హైదరాబాదులో కూడ నెలకొల్పారు. మొత్తం రాష్ట్రంలో యీ రెండు కేంద్రాలను ప్రభుత్వం యీ విధం స్థాపిస్తోంది.

పశువులజాతి క్షీణించి, వీర్యోత్పత్తి మనుటచేత మన దేశంలోని పశువులు యితర దేశాలలో మాదిరిగా పాలు ఇవ్వడము లేదు. పైగా పశుజాతి సముదాయము తగినన్ని మంచిజాతి ఆబోతులు కూడా దేశంలో కొరతగా ఉన్నాయి అందువల్ల కృత్రిమపశుసంపర్క కేంద్రాలను నెలకొల్పుతున్నారు. అయితే అన్ని కేంద్రాలలోను ఆబోతులను నెలకొల్పడం కష్ట, వ్యయముతో కూడినది కావడంవల్లను, పాంతరికి సిబ్బంది కొరతవల్లను మంచిజాతి ఆబోతుల, కోడెలద్వారా దాదాపు పశుజాతి సుదరించేందుకు కేంద్రపశువీర్య ఉత్పత్తి సంస్థలను నెలకొల్పాలని ప్రభుత్వం నిశ్చయించింది.

బుద్ధివరపు గ్రామ ప్రజల తిరుపు కంచాయతీ అధ్యక్షుడు శ్రీ కొక్కుల జగదీశ్వరరావు మంత్రికి స్వాగత పత్రం సమర్పిస్తూ తమ విన్నపాలద్వారా యీప్రాంతంలో పశువులదాటి మిశ్రమ ఫ్యాక్టరీని నెలకొల్పాలని మన్నట్లు తెలిపారు.

అధిక పశుసంవర్ధక శాఖ డైరెక్టరు శ్రీ పి ఎం. నాయుడు అధ్యక్షత వహించారు. గన్నవరం పంచాయతీ సమితి అధ్యక్షుడు డాక్టర్ రాయుడు స్వాగతం చెప్పారు. విజయవాడ పాల పథకం ప్రత్యేకాధికారి శ్రీ డి పంతిలి రెడ్డి మంత్రికి పుష్పగుచ్ఛాలు వేశారు.

గన్నవరం సమితి గ్రామాలలో 80 వేలవరకు పశువులు, ఒంగోలు జాతి పశువులున్నాయనీ, సందిగ్ధంపను నివ్వ చేయు ఫ్యాక్టరీ నిర్మాణానికి ఆక్కడ గ్రామస్థులు పది ఎకరాలను, మరొక గ్రామస్థులకు 15 ఎకరాల భూమిని విరాళములు పంచుటకు పోటీ పడుతున్నారనీ పంచాయతీ సమితి స్వాగతపత్రంలో పేర్కొన్నారు. కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు పశు యింద్రియమును సరఫరాచేయుటకే కేంద్రానికి అరు వేలు రూపాయలతో ఒకటుంచిలజోతును కొనియుచ్చుటకు నిశ్చయించినట్లు కూడా పేర్కొన్నారు.

శ్రీ నివిల నీలా రామయ్య మాట్లాడుతూ పశుజాతి అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషికి ధన్యవాదము లర్పించారు.

అధ్యక్షుడు శ్రీ నాయుడు మాటలాడుతూ నేడు మన రాష్ట్రంలో సేకరించిన వీర్యం మన రాష్ట్రంలో సేకరించిన వీర్యం కంటే శుద్ధిదినమన్నారు. దేశంలో ఇలాటి కార్యక్రమాన్ని అమలుపరచడం యిదే ప్రథమ మన్నారు హైదరాబాదులో వి కేంద్రం 200 ఉపకేంద్రాలకు వీర్యాన్ని సరఫరాచేస్తుంది. వరంగల్ విశాఖపట్నాలలో మరొక కేంద్ర పశువీర్య ఉత్పత్తి సంస్థలను ఈ సంవత్సరంలో నెలకొల్పడానికి ప్రభుత్వం అనుమతించిందనీ, వచ్చేసంవత్సరంలోగా యీ జిల్లాలలో కొన్నిటికి వీర్యం సరఫరా చేసేందుకు తిరుపతిలో ఒక కేంద్రాన్ని నెలకొల్పనున్నారనీ కూడా అయన చెప్పారు.

ఈ కేంద్రం నెలకొల్పడంలో పనిచేసిన అధ్యక్షులు కృషిని అయన ప్రశంసించారు.

పశు వీర్యాన్ని ఎన్ని ఎన్ని విధాలైన నిల్వచేయవచ్చునని, ఈ కేంద్రం యీ రీతిని అభివృద్ధి చెందగలని భావిస్తున్నానని అన్నారు.

పశుగణాభివృద్ధి

మంత్రి శ్రీ నరసింగరావు యిలా చెప్పారు. "ఈ కేంద్రంలో ఎన్నో విషయాలు తెలిసి కొన్నాను. ఈ కేంద్రాన్ని ప్రారంభించే అవకాశం ఇచ్చినందుకు మీకందరికీ కృతజ్ఞుడ. పశువులను పెంచడంలోను, జాతిని వృద్ధి చేయడంలోను తమ శాస్త్రానికి తోడు అనుభవంగల రైతుల అభిప్రాయాలను కూడ తీసికొని పని చేయాలని శాఖ అధికారులను కోరుతున్నాను. పశు జాతికి మేలుచేసే పథకాలన్నిటినీ ప్రభుత్వం ఆమోదిస్తుంది; ఈ విషయంలో ఎలాటి అనుమానము లేదు. దీనిలో చిన్న పెద్ద పథకాలన్న వ్యత్యాసలేదు రైతులు పశువులు పన్నెముక. అది మంచి స్థితిలో ఉండాలి

ఒంగోలు జాతి పశువుల అభివృద్ధికి కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వం కూడ శ్రద్ధ వహిస్తోంది. ఒంగోలు జాతి పశువులు క్షీణిస్తున్నాయనీ, వీటి సౌష్ఠవాన్ని ముఖ్యజాతి, పశువులు అక్షమిస్తున్నాయనీ వింటున్నాను. ఇలా జరగకుండా రైతులు శ్రద్ధ వహించాలి. కొన్నిచోట్ల గ్రామంలో ఒకఒంగోలు ఆబోతుమాత్రం. 18 చేలు పెట్టి త్రిపుల్ ప్రభుత్వం కొంది. వీటిని జాగ్రత్తగా పాపించాలి విజయవాడలో పాలపొడి ఫ్యాక్టరీని నెలకొల్పుతున్నాం. ఇది ముఖ్యంగా మంచిపశువులపై ఆధారపడుతుంటుంది ఇందుకుమీరు శ్రద్ధవహించవలసినదిగా కోరుతున్నాను."

వీరవల్లి, గన్నవరం, తిరువూరు, కొప్పర్తి పంచాయతీ సమితుల అధ్యక్షులు పశువీర్యాన్ని నిల్వచేసిన పెట్టెలను మంత్రి బహూకరించారు. పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కిరణ్ కుమార్ సమర్పణచేశారు.

ప్రపంచతత్వవేత్త ఇంట్లో బాంబు ప్రేలుడు

అల్జీరియాలో నేడు 11 మంది మరణం: 25 మందికి గాయాలు

పారిస్, జనవరి 7: ప్రసిద్ధ ఫ్రెంచి తత్వవేత్త, రచయిత శ్రీ జీన్ పాల్ సార్త్రే నివసిస్తున్న భవనంలోని ఒక వరండాలో జరిగిన ఒక ప్లాస్టిక్ బాంబు పేలింది. వరండా మేడమీదికి వెళ్ళే లిఫ్టులు దెబ్బతిన్నాయి. ఈ భవనంలో ఇలాంటి బాంబు ప్రేలటం రెండవ సారి.

అల్జీరియా మీద త్రివాద జరిగిన దాడులలో 11 మంది మరణించారనీ, 25 మంది గాయపడ్డారనీ అల్జీయర్స్ వార్తలందాయి.

నేటి హత్యలలో మంది మరణించారు 40 మంది గాయపడ్డారు. నేటి రాత్రి జరిగిన సంఘర్షణలలో అరుగురు మరణించారు. 15 మంది గాయపడ్డారు.

ఒక వైద్యశాలలో బాంబులు పేల్చడం కలిగిన నష్టాన్నందుకు నిరసనగా రేపు 8 గంటలమండే 11 గంటల వరకూ బగోపియాను లంతా సమ్మె చేయాలని ఇదివరకు ఇచ్చిన పిలుపును గుర్తుచేస్తూ బగోపియన్ నివాస్య పేజాసంస్థ నేటి రాత్రి ఒక రేడియో ప్రసారం చేసింది. రెండవవారి చేసిన రేడియో ప్రసారాని ఏమీ వివరించలేదంటి గందర గోళంగా తియగా రైంది.

అల్జీయర్స్ ప్రధాన మార్గాలలో రేపు ఏర్పాటైన కిటాబా తిరుగరాదని అంతే విధిస్తూ పోలీసులు నేటిరాత్రి ఒక ప్రకటన చేశారు పేవలను విరటంగా కదలించేందుకు వీలుగానే తీ ఆంక్ష విధించటం జరిగింది.

బగోపియన్ నివాస్య పేజా సంస్థ వాటికి, ముస్లిం తిరుగుబాటు దారులకు అల్జీరియాలో కొనసాగుతున్న తీవ్ర సంఘర్షణలు జరిగాయని తెలుస్తున్నది. నిన్నటి ఘర్షణలలో 14 మంది మరణించారు.

కామన్‌వెల్త్ శ్రేయోరక్షణ

సమిష్టి విపణివిషయమై హీత్ హామీ

వాషింగ్టన్, జనవరి 8: బ్రిటన్ బ్రిటోపా సమష్టి విపణిలో చేరడంపై జరిగే సంప్రతింపులలోనే కామన్‌వెల్త్ ప్రయోజనాల పరిరక్షణ సమస్యకూడా పరిష్కరించబడుతుందని బ్రిటిష్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ ఎడ్వర్డ్ హీత్ నిన్న న్యూయార్క్ లో విలేకరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

కామన్‌వెల్త్‌తో సమస్త వైపరీత్యాలు జరుగుతూనే ఉండేవచ్చునని, సమష్టి విపణిద్వారా బ్రిటోపా, కామన్‌వెల్త్, పారిశ్రామికరాజ్యాల శ్రేయోభివృద్ధి సాధించవచ్చునని తాను నమ్ముతున్నానని శ్రీ హీత్ తెలియజేశారు.

శ్రీ హీత్ వాషింగ్టన్ లో గడిపారు. శనివారంనాడు ఉన్నతి అమెరికన్ అధికారులతో చర్చలు జరిగించారు. గతవారం అట్లాంటాలో కెనడియన్ మంత్రులతో సంప్రతింపులు జరిపిన్నట్టు విషయం పాటకులకు విదితమే.

కామన్‌వెల్త్‌కు తరుగుతగులు యిస్తున్నదని, సమష్టి విపణిసంస్థ బహిష్కరించి ప్రహరించడం పనిచేసి శ్రీ హీత్ అమెరికన్ అధికారులకు వివరించినట్లు అధికారవర్గాలద్వారా తెలియవచ్చింది.



తిరుపతిలో కేంద్ర సంస్కృతి విద్యాపీఠానికి ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ శంకుస్థాపన చేసినప్పటి చిత్రం గవర్నరు శ్రీ పట్టాభి, కేంద్రమంత్రి శ్రీమతి, మంత్రి శ్రీ చంద్రమౌళి, భారతీ తూటీ - ప్రధాన స్థాయి వారు శ్రీ పతంజలి శాస్త్రి దీనిలో ఉన్నారు

శ్రీశైల జీర్ణోద్ధరణ నిధి

నేటి విరాళాలు

గుంటూరు, జనవరి 8: శ్రీశైల భ్రమరాంబామల్లికార్జునస్వామి పునరుద్ధరణనిధికి నేడు ఆంధ్రపత్రిక కార్యాలయానికి చేరిన విరాళాలు:

శ్రీ ఎస్. సుబ్బరాయుడు, అసిస్టెంటు కమీషనర్, హెచ్. ఆర్. అండ్ సి. ఇ. డిపార్టుమెంటు, కర్నూలువారిద్వారా వసూలు:

పెరవలి గ్రామం: పరచిన్న రంగయ్య, మండాది వెన్నప్ప, కుంటా జాగన్న, కొడుమంచి చిన్న అంజయ్య, కుండాది మూలకొండయ్య, మండాది పాపయ్య, పడిపి శేషి వెంకన్న, పొతుల రంగన్న, కొడుమంచి అంజయ్య, కొత్తంటి లక్ష్మన్న, గద్దె అంజయ్య, పసుపు పట్కి రప్ప, జటి రంగయ్య, కుంటా తిమ్మప్ప, బంధారి అయ్యన్న, పల్లపు హనుమప్ప, వి. వెంకటాయప్ప, బాగుల అంజయ్య, పాల రామన్న, ఎల్. రామచంద్రారెడ్డి (కలిసి) 500-00

'ఇండో 'యుఫీ' ప్లాస్టిక్ వర్క్స్' (ప్రైవేటు) లిమిటెడ్, పూర్ణాపురం 116-00

శ్రీ సువిశేటి వెంకటయ్యగారి ధర్మపత్ని జగన్మ ఉరఫ్ వెంకటలక్ష్మి (సువిశేటి జాగర్లమంగం ద్వారా) వరంగల్ 116-00

'ఆంధ్రపత్రిక (ప్రతినిధి)' శ్రీ వి. ఆర్. కృష్ణ, (హైదరాబాద్) ద్వారా వసూలు:

ఒకభక్తుడు 101-00
లింగోటి మల్లయ్య అండ్ కో 101-00
కొడారపు చిదంబరయ్య 101-00
సుబ్బ బుచ్చయ్యగారి వెంకటేశం 101-00
చిందం పెంటయ్య వరసింహులు 101-00
హైదరాబాద్ డాల్ ఫ్యాక్టరీ 101-00
రాంపాల్ మోహన్‌లాల్ 101-00
గీతా గ్రాఫిక్ ప్రింటింగ్ కంపెనీ 101-00
భారత్ ప్రింటింగ్ కంపెనీ 101-00
నీలంపల్లి వెంకటేశం 101-00
కోటి యాదయ్య 101-00
దాచేపల్లి పాపయ్య 101-00
సమ్ముదాల రామయ్యగారి చంద్రయ్య 101-00
మోహన్‌లాల్ ఓజా 51-00
ఇల్లిండ్ల జాగయ్య 51-00
కట్టా రాధయ్య 51-00
కూపూరి శంకరయ్య 25-00
దెబ్బడి భూమయ్య, జాగయ్య, (హైదరాబాద్) 101-00
కొలాన శంకరయ్య 116-00
పేలపుంట బాలకృష్ణయ్య, వెంకటేశం అండ్ సన్స్ (కలిసి) 101-00
నేలకుంట జాగయ్య 51-00
అండి సన్స్
గంపా లక్ష్మీనారాయణ శంకరయ్య, ఆలేరు 51-00
మైశాల వెంకయ్య, టి. చిన్న 51-00
కోటి శివగంగయ్య, మొగిలి బాలమల్లయ్య 51-00
మేడపు శంకరప్పగారి బొంతప్ప 51-00
గవ్వల స్వామిగారి పెంటయ్య 31-00
పోమా జగ్గారెడ్డి అండ్ బ్రదర్స్ 51-00
పసుంకొలి మల్లయ్య 51-00
తేరాల వెంకటేశం 51-00
బాలకిష్టయ్య, పీతామల్లయ్య 51-00
శ్రీ బల్లభ్ దాదుమల్ బంగ్ 21-00
బాలకిష్టన్ మురళీధర్ బంగ్ 21-00
దూపు సుదర్శనం 11-00
పైదాల వెంకటరయ్య 11-00
మురళీధర్ ఈశాని 11-00
పబ్బా యాదగిరి 11-00
కందూరి ఎల్లయ్య 11-00
ఖూరాన్ మాణిక్ లాల్ 11-00
గణపతిలాల్ కాంగ్లాల్ 11-00
మిర్యాల వెంకన్నగారి మల్లయ్య అండ్ సన్స్ 25-00
సుదన్ గోపాల్ సత్యనారాయణ 21-00
బిట్లా రంగయ్య, చిలుకయ్య 25-00
గంగిశెట్టి లక్ష్మయ్య 11-00
దాస రాజలింగం 11-00
అన్నపరపు వెంకటనరసయ్య అండ్ సన్స్ 21-00
కొత్తి పెంటయ్య 21-00
కొత్తి మల్లయ్య అండ్ సన్స్ 21-00
శ్రీ వెంకటేశ్వర కలర్ కంపెనీ 21-00
వి. ఎస్. అప్పా అండ్ సన్స్ 21-00
ఇండియన్ యూనిక్ కాస్మోటిక్స్ 5-00
శ్రీ గణేశ్ యూనిక్ ప్రింటింగ్ కంపెనీ 5-00
శ్రీ వెంకటేశ్వర ప్రింటింగ్ కంపెనీ 11-00
శ్రీ భారత్ యూనిక్ ప్రింటింగ్ కంపెనీ 5-00
కొలాపర్సయ్య 11-00
శ్రీ వెంకటేశ్వర యూనిక్ కంపెనీ 11-00
సూరి ఆర్, ఎస్ గోవింద రాజులు అండ్ బ్రదర్స్ 11-00
ఎజెన్సీస్ అపోలియేట్స్ 5-00
ఆలోక్ యూనిక్ ప్రింటింగ్ కంపెనీ 5-00
శ్రీ వెంకటేశ్వర్లు అండ్ కంపెనీ 11-00
వి. పాపయ్య, కె. చిలమామయ్య (కలిసి-మూడు) 5-00
డి. వెంకట్రాయుడు అండ్ కో, పిడుగురాళ్ల 5-00
వి. అవంతరాములు అండ్ కో, పిడుగురాళ్ల 5-00
ఆర్. వెంకటేశ్వర్లు, ఎం. వి. సుబ్బయ్య అండ్ కో, పిడుగురాళ్ల 5 00
గుండా వెంకటరత్నం, విజయవాడ 5-00
చంద్రమౌళి, పెద్ద అడ్డపల్లి 5-00
నివాస ట్రేడ్ మిల్, బందరు 11-00
ఎక్సిడ్లా లారీ సర్వీసు హైదరాబాదు 5-00
శ్రీ రఘురాములు అండ్ కో కొనగి 5-00
శ్రీ వీ వీ కొత్తపుప్పహాన్ బాల్కి 5-00
రాచమల్ల ఎల్లముంది రెంటచింతల 1-00
మిస్టర్ హైదరాబాదు లారీ సర్వీస్ కంపెనీ 5-00
గుడివాడ లక్ష్మీనారాయణ
హనుమంతరావు హైదరాబాదు 2-00
కాశ్మీరి లారీ ట్రాన్స్‌పోర్టు కంపెనీ, హైదరాబాదు 3 00
దీపక్ ట్రాన్స్‌పోర్టు ఏజన్సీ హైదరాబాదు 2-00
గజవల్లి కాశీనాథయ్య పస్పులేటు 2-00
లక్ష్మీ జనరల్ స్టోర్స్ అమరి పేట 2-00
శ్రీ శాలలను సూర్యయ్య తుమ్మని 1-00
విజయకుమార్ అండ్ కో బాల్కి 5-00
పేరాల్ల జాగధూమణం, పత్తిపల్లి 1-00
డి. పి. ఎస్. నారాయణ, కె. పి. పండ్ల వ్యాపారి, ముదాసు 5-00

నేడు మనియార్డర్ల ద్వారా అందిన మొత్తము 99-97.

(తేదీ వివరాలతోపాటు, 6వ నేటి శనివారం మనియార్డర్ల ద్వారా అందిన మొత్తము వివరాలు రేపు ప్రకటింపబడును.)

నేటి మొత్తం	8,957-52
పాత మొత్తం	95,579-14
వెరసి	99,536-66

గుడ్ స్వామి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. సీతారామయ్య గారి ద్వారా వసూలు:

కె. బండయ్య, హైదరాబాద్	5-00
కె. కోటేశ్వరరావు పుట్టేవాలి	5-00
పి. రామిరెడ్డి, జమ్మలమడుగు	10-00
డబ్ల్యు. విఠల్ - పుంగనూరు	1-00
దాసి యాదగిరి తాండూరు	5-00
కల్యాణం రత్నయ్య "	1-00
కలకల వెంకటయ్య "	1-00
కలకల నారాయణ "	1-00
కుడిచెల్ల ఇష్టలింగం "	1-00
బాకెల్లి మున్నయ్య "	1-00
తుడుకెల్ల బాలసుందరయ్య "	5-00
జంగం మల్లయ్య "	4-00
రాజంపల్లు లింగమయ్య "	1-00
ఎన్. జాగధూమణం "	2-00
పి. రామస్వామి నీలిందరాబాదు	1-00
ఆర్. నారాయణ నీలిందరాబాదు	1-00
శ్రీరామా మెకానికల్ వర్క్స్ విజయవాడ	10-00
పోరి ఆదినారాయణశర్మ ఉట్నూరు	22-00
కరణం సూరమ్మ విజయవాడ	5-00
కోకా హనుమప్ప అప్పంపల్లి	10-00
పెడి అక్కులప్ప అప్పంపల్లి	10-00
పచ్చా అక్కులప్ప అప్పంపల్లి	10-00
అనుముల బాలసుబ్రహ్మణ్యం	2-00
ఆయుర్వేదకళామందిరం ధిక్కుల	3-00
గజ్జం చంద్రయ్య	2-00
ఘట్టుపల్లి వెంకట బాల సుబ్రహ్మణ్యం	1-00
రాయపోలు పంకట పర్వతేశ్వర రావు, ప్రమీల, భారతి, లక్ష్మి అన్నపూర్ణ (కలిసి)	5-00
వరసింగరావు మార్వి	10-00
నండూరి వెంకటనారాయణరావు	2-00
డి. శ్రీధరశాయుడు	1-00
హెచ్. కోగాంపు	5-00
కె. వరసింహారావు	1-00
డి. ఆర్. ఖాన్	2-00
మహారాజకుమార్	5-00
ఏ. ఈశ్వరరావు సుబ్బారావు	1-00
ఎస్. ఆర్. కె. రావు	5-00
వి. ఎస్. సుబ్రహ్మణ్యం	1-00
పి. రామకృష్ణరావు	1-00
కళావరసింహం	2-00
ఎం. ఎస్. అన్నారి	1-00
పి. భరద్వాజశర్మ	5-00
పి. కామేశ్వరమ్మ	5-00

శ్రీ ఎస్. వి. కృష్ణారావు అండ్ సన్స్, 'ఆంధ్రపత్రిక' న్యూస్ ఏజెంట్, విజయవాడద్వారా వసూలు:

పంబూరి శ్రీనివాసులు కొడుకు వీరరాఘవులు, విజయవాడ 5-05
ఎం. వి. నారాయణ మూర్తి తణుకు 1-00
ఎం. విశాలాక్షి, తణుకు 1-00
ఐ. కోటేశ్వరరావు, పరమారు 1-00
శ్రీ రాధాకృష్ణ పైకేజ్ మార్ విజయవాడ 116-00

శ్రీ శ్రీపతి చిరంచంద్రమౌళి ద్వారా వసూలు:

పేరుల విశ్వనాథం, కొత్తపల్లి 5-00
నూకల అమ్మన్న సిద్ధాది అనంతపురం 5-50
పి. వి. సూర్యనారాయణ అత్తేయపురం 5-00
కాళి వైదుల వెంకటసుబ్రహ్మణ్యం అత్తేయపురం 5-00
శ్రీమతి చావలి లక్ష్మి వరసమ్మ అమలాపురం 2-00
అంకెల రంగారావు అమలాపురం 2-00
కొక్కా సుబ్బారావు ఒక్కలంక 20-00

కాపట అసిస్టెంట్ కమీషనర్ ద్వారా వసూలు:

పసుపులేటి సీతాయమయ్య కొత్తపూరు 5-00
ఎస్. ఎల్. నారాయణ, తెనాలి 5-00
ఐ. వీరేశ్వరరావు తెనుకుపల్లి 5-00
ఆర్. సుబ్బారావు పర్యూరు 10-00
మద్దాల రామస్వామి కొరంచేడు 10-00
కె. ఎస్. గోవింద ముదిలియార్ పండ్ల వ్యాపారి, ముదాసు 5-00

నేడు మనియార్డర్ల ద్వారా అందిన మొత్తము 99-97.

(తేదీ వివరాలతోపాటు, 6వ నేటి శనివారం మనియార్డర్ల ద్వారా అందిన మొత్తము వివరాలు రేపు ప్రకటింపబడును.)

నేటి మొత్తం	8,957-52
పాత మొత్తం	95,579-14
వెరసి	99,536-66

డోవర్ వద్ద నౌకలు ఢీ

డోవర్, జనవరి 8: బ్రిటిష్ స్టీమరు డోరింగ్ కోర్టుతో గత అర్ధరాత్రి యంగ్‌స్టాన్ స్టీమరు సబర్ ఇక్కడ రద్దు కొవగా సబర్ నౌకకు చెందిన 18 మంది కోవం పడుప్రదేశంలో చిక్కుకుపోయారు. 9 కేవాలు పైకి లాగారు. 6 సుగు బయట పడగలిగారు. మంచు దట్టంగా వుండటం వల్ల అన్వేషణకు అవరోధం కలుగుతున్నది.

లిప్టన్ లావోజీ టీ

కమ్మదనమునకు ఎక్కువ దిగుబడికి

తిరుపతి విశ్వవిద్యాలయంవారి గౌరవ బిరుదు ప్రదాన స్వీకరణోత్సవానికి వచ్చిన్న ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ గవర్నరు శ్రీ భీమసేన సచార్, విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు.

గంటల పంచాంగం

శ్రీ సర్వనామ సం॥ పుష్య శు॥ తదియ 1962 సం॥ జనవరి 9 మంగళవారం సం॥ తదియ వ॥ 9-15; చవితి తె॥ 6-21; ధనిష్ఠ సా॥ 6-22; వ్యా॥ రా॥ 12-56 ఉ॥ 2-23 శు॥ పంచమి జనవరి 10 బుధవారం సం॥ పంచమి రా॥ 3-41; శతభిషం వ॥ 4-17; వర్జ్యం రా॥ 10-13 ఉ॥ 11-42 శు॥

ఆంధ్రపత్రిక

ఒకుపేయని మొదలించిన పరవర యుత్రియము తన మనంబువ కగు బాధొంతు వని పేయుటకి పరాయణము పరమధర్మపత్రముం కెల్లన్. (మహాభారతము)

శ్రీ సర్వనామ సం॥ పుష్య శు॥ తదియ మంగళవారం

పశ్చిమ ఇరియన్

పశ్చిమ ఇరియన్ సమస్య విషయంలో డచ్చి-ఇండోనీషియన్ వైఖరులు కొంతకు కొంతగా సన్నిహితం అవుతున్నాయన్న భావం ఒకటి అభిజ్ఞులలోనే ప్రచలితం అవుతున్నది. కాని 1950 లో ఇదే సమస్యను గురించి హేగ్‌లో జరిగిన సమావేశంనాటి పరిస్థితులను, వాదోపవాదాలను పరిశీలించి చూచినట్లయితే, ఈ అభిప్రాయం తప్పని స్పష్టంగా విశదం అవుతున్నది. 1950 లో ఈ ఇరియన్ సమస్యను గురించి ఇరుపక్షాలవైఖరి ఎట్లావున్నదో ఇప్పుడు కూడా - ఒక్కటంటే ఒక్కమార్పుతో-అట్లాగే వుంది.

పశ్చిమ ఇరియన్‌ను గురించి డచ్చివారు వాదం 1950 లో ఎట్లా వున్నదో ఇప్పుడూ అట్లాగే వున్నది. అయితే ఇప్పుడు వచ్చిన మార్పల్లా ఒక్కటే. 1950 లో పశ్చిమ ఇరియన్‌ను, అక్కడి ప్రజలు జనవాక్యంద్వారా తమ అభిమతం ఏమిటో తెల్పేదాకా డచ్చి - ఇండోనేషియన్ సమిష్టి ఆధిపత్యంలో వుంచాలని డచ్చివారు కోరారు. ఇప్పుడు దానిని సమితి క్రింద వుంచవలసింది అంటున్నారు. 1950 లో సమితియందు వారికి లేని విశ్వాసం ఇప్పుడు హఠాత్తుగా పుట్టుకు వచ్చింది. దీని అర్థం ఒక్కటే. సమితి అధ్వర్యం క్రింద పశ్చిమ ఇరియన్‌ను అస్వయంపాలిత ప్రాంతంగా వుండనిస్తే, అప్పుడు ఇండోనేషియా వాదం వమ్మయిపోతుందని డచ్చివాగ్ ఆశిస్తున్నారు. ఇది అర్థంలేని వాదం; ఆ సూచన ప్రకారం నడవడం కూడా అర్థంలేని పని.

పశ్చిమ ఇరియన్ సమస్యను శాంతియుతంగా పరిష్కారం చేసుకోడానికి ఇండోనేషియా 10 సంవత్సరాలుగా ప్రయత్నించింది. ఇప్పుడు కూడా ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికే ప్రయత్నిస్తున్నది. అయితే ఇక్కడ ఒక్క విషయాన్ని గుర్తు వుంచుకోవాలి. 1950 లో జరిగిన హేగ్ సమావేశాలు విఫలం కాగానే ఇండోనేషియా అధ్యక్షుడు డా॥ సుకర్ణో ఒక్క విషయాన్ని ప్రపంచానికి స్పష్టం చేసి చెప్పారు. 1951 లోగా పశ్చిమ ఇరియన్‌ను ఇండోనేషియాకు అప్పగించకపోతే, తాము శాంతియుతమైన మంతనాల పద్ధతిని అనుసరించవలసిన అవసరం లేదని అందరినీ గ్రహించవలసిందిగా కోరారు. ఈ ప్రకటన జరిగి అప్పుడే 10 సంవత్సరాలు కావస్తున్నది. ఇంతవరకు హాలెండు ఏమీ, ఆ దేశం మిత్రులేమి ఏమి చేస్తున్నట్లు? సర్వసమస్యలను శాంతియుతంగా పరిష్కారం చెయ్యాలనుకునేవారి లక్షణమా ఇది; లేక శాంతియుత పరిష్కారాలరాచాటున, తమ వలసతత్వాన్ని నిల్వత్రొక్కుకునేందుకు జరుగుతున్న యత్నంలో భాగమా?

పోతే 1950 లో ఇండోనేషియా ఏమి కోరిందో, ఈ విషయంలో ఇప్పుడూ అదేకోరుతున్నది. ముందు పశ్చిమఇరియన్‌పై పరిపాలనాధికారాన్ని ఇండోనేషియాపరం చెయ్యాలి. ఆ తర్వాత తక్కిన అన్ని విషయాలనుగురించి మాట్లాడుకోవచ్చు-ఇదే అప్పుడు ఇప్పుడు కూడా ఇండోనేషియా విధానం. ప్రపంచివారు భారతదేశంలో ఏమిచేశారో, అదే విధంగా డచ్చివారు కూడా పశ్చిమఇరియన్ విషయంలో ఇండోనేషియాలో చెయాలనే డా॥సుకర్ణో కోరుతున్నారు. అదే ఇండోనేషియా అంతటి కోరికకూడా.

ఈసందర్భంలో సమితిని పశ్చిమఇరియన్‌లో ఇరికించడం శుద్ధ అనవసరం. పైగా ఇప్పుడు పశ్చిమ ఇరియన్ ప్రజలకు స్వయం నిర్ణయాధికారం వున్నదన్న సూత్రాన్ని కూడా తాను వదులుకుంటున్నట్లు హాలెండు అంటున్నది. అటువంటిసందర్భంలో ఆ ప్రాంతంపై అధికారాన్ని ఇండోనేషియాపరం చేస్తే వచ్చేనష్టం ఏమిటి?

1950 లో హాలెండు, ఇండోనేషియాను గురించి చేసిన వాదాన్ని ఇప్పుడు 1962 లో కూడా చేస్తుందా? ఇప్పుడు కూడా ఇండోనేషియాకు పరిపాలనాసామర్థ్యం లేదని అంటుందా? లేకపోతే పశ్చిమ ఇరియన్‌ను పెంపొందించే ఆర్థిక సత్తా ఇండోనేషియాకు లేదంటుందా? పశ్చిమఇరియన్ అనే ప్రాంతం ఇండోనేషియాదే కాదంటుందా?

కాని పశ్చిమ ఇరియన్ ఇండోనేషియాది కాదని వాదించి ఇప్పుడు లాభంలేదు, డచ్చివారు ఇండోనేషియాలో అడుగు పెట్టకముందే, ఆ ప్రాంతం ఇండోనేషియాలోవుంది. పైగా ఇండోనేషియా జాతికారణం చూపించి, ఇంకా తత్సంబంధమైన కారణాలు చూపించి, ఆ ప్రాంతం తనకు రావాలి అనడంలేదు. ఇండోనేషియాలో డచ్చివారు కాలుపెట్టకపూర్వం వున్న సంబంధాలను పురస్కరించుకునే ఇండోనేషియా పశ్చిమ ఇరియన్‌ను కోరుతున్నది. ఆ సంబంధాలు చరిత్రప్రసిద్ధమైనవి. మధ్యవచ్చిన రెండు మూడు వందల సంవత్సరాల వలసపాలనతో అవి అంతం చెందవు.

అందువల్ల ఇప్పుడు పశ్చిమ ఇరియన్‌ను ఇండోనేషియాకు అప్పగించివేయడానికి హాలెండు సంకోచిస్తున్నదంటే, అందుకు ఒక్క సైనికమైనకారణాలు తప్ప, ఇతరమైనకారణాలు ఏమీ కన్పించడంలేదు. 1950 లోనే ఇండోనేషియా ఈ ప్రాంతాన్ని గురించి ఎన్ని హామీలు ఇవ్వాలో అన్ని హామీలు హాలెండుకు ఇచ్చింది. పశ్చిమ ఇరియన్‌ను అభివృద్ధిచెందించడానికి, ఇండోనేషియా చాలదనేవాదంకూడా నిర్వీర్యమైంది. తమ ఏలుబడి సాగుతూ ఉన్నప్పుడు ఇండోనేషియాలోను, తర్వాత ఇప్పుడు ఇరియన్‌లోను డచ్చివారు ఓరగబెట్టింది ఏమిటి? అందువల్ల ఆ ప్రాంతం ఇంకా తమక్రిందనే వుండాలనడము, అట్లా కాని పక్షంలో సమితిక్రింద వుండనడము పూర్తిగా అర్థంలేని మాటలు. ఈ విషయాన్ని ఒక్కసైనికకూటాలతో సంబంధంవున్న రాజ్యాలు తప్ప తక్కిన ప్రపంచరాజ్యాలన్నీ గుర్తించాయి. అందుకే, ఇండోనేషియాను బలపరుస్తున్నాయి. కాబట్టి హాలెండు ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం అయ్యేట్లు చెయ్యాలంటే ఒక్కటే మార్గం ఉన్నది. అది వెంటనే పశ్చిమ ఇరియన్‌పై న్యాయసిద్ధమైన అధికారాన్ని ఇండోనేషియాకు అప్పగించడం; ఆ తర్వాత ఆప్రాంతంలో తన హక్కులు ఏమిటో రక్షించుకొనడానికి - అవి సైనికమైనవి కాకూడదు - ఇండోనేషియాతో మంతనాలు జరిపి, ఆ ఒప్పందం కుదరగానే, సర్వాధికారాలను ఇండోనేషియా పరం చేయడం. ఇందులో సమితిని, ఇంకా ఇతర రాజ్యాలను దూర్చడం శుద్ధ అనవసరం. అందువల్ల పరిస్థితులు విషమించడంతప్ప, జరిగేది ఏమీ వుండదు. ఇండోనేషియా ఓర్పు అంతంకాక ముందే హాలెండు ఈపని చేయడం మంచిది. అందుకు హాలెండ్‌ను ఆ దేశం మిత్రులు ప్రోత్సహించడం మంచిది.

పార్లమెంటరీ సెక్రటరీ వర్గాలకు రిటర్నింగ్ ఆఫీసర్లు

రాష్ట్ర ప్రధానోద్యోగి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి: జనవరి 9 న ఎన్నికల నిర్వహణకు గాను ఈ క్రింది వారిని ఆయా పార్లమెంటరీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమిస్తూ ప్రధాన ఎన్నికోద్యోగి కే దొరస్వామి ప్రకటన చేశారు.

నియోజకవర్గం పేరు	రిటర్నింగ్ ఆఫీసరు
శ్రీకాకుళం	జిల్లా కలెక్టరు
పార్వతీపురం (షె. తె)	"
చీపురుపల్లి	"
విశాఖపట్నం	"
అనకాపల్లి	"
పర్చిపట్నం	జాయింటు కలెక్టరు
రాజమండ్రి	జిల్లా కలెక్టరు
అమలాపురం	"
కాకినాడ	జాయింటు కలెక్టరు
పిఠాపురం	"
ఏలూరు	జిల్లా కలెక్టరు
గుడివాడ	"
విజయవాడ	"
మచిలీపట్నం	"
గుంటూరు	"
ఒంగోలు	"
తెనాలి	జాయింటు కలెక్టరు
కావలి	జిల్లా కలెక్టరు
నెల్లూరు	"
మార్కాపురం	నెల్లూరుజిల్లా
తిరుపతి	జాయింటు కలెక్టరు
చిత్తూరు	జిల్లా కలెక్టరు
అంబాపేట	"
కడప	"
అనంతపురం	"
హిందూపురం	"
కర్నూలు	"
ఆదోని	జాయింటు కలెక్టరు
గద్వాల	మహబూబ్‌నగర్ జిల్లా
హైదరాబాద్	కార్పొరేషన్ కమిషనర్
కీంగ్రాబాద్	హైదరాబాద్ కలెక్టరు
వికారాబాద్	జిల్లా కలెక్టరు
మేడక్	"
నిజామాబాద్	"
ఆదిలాబాద్	"
కరీంనగర్	"
పెద్దపల్లి	"
వరంగల్లు	"
మహబూబాబాద్	"
ఖమ్మం	"
నల్గొండ	"
మిరియాలగూడా	"

పక్షంలో సమితిక్రింద వుండనడము పూర్తిగా అర్థంలేని మాటలు. ఈ విషయాన్ని ఒక్కసైనికకూటాలతో సంబంధంవున్న రాజ్యాలు తప్ప తక్కిన ప్రపంచరాజ్యాలన్నీ గుర్తించాయి. అందుకే, ఇండోనేషియాను బలపరుస్తున్నాయి. కాబట్టి హాలెండు ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కారం అయ్యేట్లు చెయ్యాలంటే ఒక్కటే మార్గం ఉన్నది. అది వెంటనే పశ్చిమ ఇరియన్‌పై న్యాయసిద్ధమైన అధికారాన్ని ఇండోనేషియాకు అప్పగించడం; ఆ తర్వాత ఆప్రాంతంలో తన హక్కులు ఏమిటో రక్షించుకొనడానికి - అవి సైనికమైనవి కాకూడదు - ఇండోనేషియాతో మంతనాలు జరిపి, ఆ ఒప్పందం కుదరగానే, సర్వాధికారాలను ఇండోనేషియా పరం చేయడం. ఇందులో సమితిని, ఇంకా ఇతర రాజ్యాలను దూర్చడం శుద్ధ అనవసరం. అందువల్ల పరిస్థితులు విషమించడంతప్ప, జరిగేది ఏమీ వుండదు. ఇండోనేషియా ఓర్పు అంతంకాక ముందే హాలెండు ఈపని చేయడం మంచిది. అందుకు హాలెండ్‌ను ఆ దేశం మిత్రులు ప్రోత్సహించడం మంచిది.

ఓటర్ల జాబితాల్లో మార్పులు

29 వ తేదీ తరువాత సాధ్యంకాదని ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చగోరుతూ జనవరి 29 వ తేదీ తరువాత చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్లకు పేరు అభ్యర్థనలను పరిశీలించి పోలింగ్‌లోగా పేరు చేర్చుటకు వీలు వుండదని ప్రధాన ఎన్నికోద్యోగి ప్రకటించారు.

ఇదేవిధముగా పేర్లను జాబితాలో ఒకతోటనుండి మరొకతోటకు మార్పగోరుతూ జనవరి 30 తరువాత అందే దరఖాస్తులపై చర్య తీసుకోబడదని కూడా ప్రకటనలో వుంది.

అందువలన ఓటర్ల జాబితాలో పేరు వున్నదీ లేనిదీ చూచుకోవలసిందిగా అభ్యర్థులుగా వుండదలచిన వారికి ప్రధాన ఎన్నికోద్యోగి విజ్ఞప్తిచేశారు.

పేరు లేకపోతే ఎన్నికల ప్రకటన తేదీకి ముందు 60 దినాల వ్యవధిలో నియోజకవర్గం తాలూకా ఎలెక్టరల్ ఆఫీసరుకు దరఖాస్తుచేసి పేర్చించుకోవచ్చును. ఆ తరువాత రుసుంతో ప్రధాన ఎన్నికోద్యోగికి దరఖాస్తు పంపుకోవలసి వుంటుంది.

ఎన్నికల అనంతరం రాష్ట్ర నాయకత్వం

ఉప ముఖ్యమంత్రి అభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 8: ఎన్నికల అనంతరం రాష్ట్రానికి ఎవరు ముఖ్యమంత్రిగా వస్తారో ఇప్పుడు ఊహించడము చేయడము మంచిదికాదు. ఎన్నికైన శాసనసభ్యుల ప్రజాస్వామిక నిర్ణయాన్నిబట్టే ఈ సమస్య పరిష్కారము కావలసి వుంటుంది. ఫలానావారు ముఖ్యమంత్రిగా వుండాలని కాంగ్రెసుఅధిష్ఠానవర్గము పంపుల జారీ చేయగుడదా? అని ఉప ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి నేడు తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

కాష్ట్ర నాయకత్వము విషయమై పత్రికలలో వస్తున్న వార్తలపై మీ అభిప్రాయ మేమని విలేఖరులు అడుగగా శ్రీరంగారెడ్డి పైవిధముగా చెప్పారు.

మరికొన్ని రోజులకు జవాబు చెపుతూ శ్రీ సంజీవరెడ్డి రాష్ట్రాన్ని కదిలి వెళ్లిన తరువాత పార్టీలో గ్రూపులు ఏర్పడి నాయకత్వము బలహీనపడిన కూటమి వస్తేనేనని, సంజీవరెడ్డి వున్నప్పుడు గ్రూపులు లేకుండా బాగావుండేదని తన అభిప్రాయమనీ అయన అన్నారు. కాని ఇప్పుడు సంజీవరెడ్డిగారు వస్తే అంతా బాగు అవుతుందో, మరికొన్ని జరుగుతే బాగవుతుందో తాను చెప్పలేనని అన్నారు.

ఆంధ్రతో సహా రెండు మూడు రాష్ట్రాలలో కాంగ్రెసుకు కొంచెము తక్కువ మెజారిటీ రావచ్చునన్న కాంగ్రెసు అధ్యక్షుల అభిప్రాయం గూర్చి అడుగగా 'ఆ విషయం సంజీవరెడ్డికి తెలుసు. కాళ్ళు వుద్దేశ్యము లో తెలంగాణాకు సంబంధించినంతవరకు కాంగ్రెసుకు మంచి మెజారిటీ వస్తుందని నా నమ్మకము. ఏమైనా ఇప్పటికంటె తక్కువ స్థానాలు మాత్రం రావు. అయితే మావాళ్లే అధికార కాంగ్రెసు అభ్యర్థులను ఎదిరిస్తే మాకు కొంత దెబ్బతినే వచ్చు' అని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

మరో ప్రశ్నకు జవాబు చెబుతూ అధ్యర్థుల విషయంలో నాయకత్వము కృషిని శ్లాఘించారు. వారు లేకపోతే పరిస్థితి అధ్వాన్నము అయ్యేదనీ, గ్రూపులు ఇంకా పెరిగేవనీ అన్నారు.

భూకంప సూచన

అలబామా, జనవరి 8: మొబిలీ అనే పట్టణానికి 1500 మైళ్లు పైబుతిగా భూమి తీవ్రంగా కంపించినట్లు ఇక్కడి సీస్మోగ్రాఫ్ సూచించింది. బహుశా మెక్సికోలోని దిగువ కాలిఫోర్నియా కావచ్చని తెలిసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పశుప్రదర్శనములు

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, జనవరి 8: మొన్న తేదీనుండి యిక్కడ ప్రారంభించిన ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ పశుప్రదర్శన గతరాత్రి ముగిసింది. ఈ సందర్భంగా గతరాత్రి జరిగిన బహుమతి ప్రదానోత్సవసభకు కలెక్టర్ శ్రీ కె. ఎం. పర్దారీ ఖాన్ అధ్యక్షత వహించారు. యంత్రాల ప్రదర్శనలో వ్యవసాయం చేయడం ఎక్కువ అవుతున్నప్పటికి అభివృద్ధికి పశువుల అవసరం వుందని, విశాఖపట్నం జిల్లాకు పరిపాలన పశుగణాభివృద్ధికి తోడ్పడాలని కలెక్టరు చెప్పారు. ఒక్కొక్క గ్రామం క్రింద పుంజీ భూమిలో 10 శాతం 15 శాతం భూమిని పశువుల మేపుకు నేందుకు ఏర్పాటుచేయడం అవసరమని ప్రభుత్వం భావించింది. జిల్లా ప్రాంతంలో రైతులు పశువుల మేపుకొనడానికి ఒక పెంటు భూమిని గూడా వదలడములేదు రాయలసీమ రైతులు పశువులను బాగా పోషిస్తారు. పొంగ్రు వ్యవసాయ పథకం క్రింద వ్యవసాయాభివృద్ధితో పాటు పశుగణాభివృద్ధి కూడా జరుగవచ్చునని కలెక్టరు చెప్పారు. కొవ్వలివారి పశువులు శ్రీ శి. కూర్మాంధ్రు తిన అమెరికా పర్యటనము చేసొచ్చి అక్కడి కొత్త పెంపకము పై మాట్లాడుతున్న శ్రద్ధను వివరించారు. ఎక్కువ పాలు గుడ్లు త్రాగడంవల్ల అమెరికా ప్రజలు ఆరోగ్యవంతులుగా వున్నారన్నారు. శ్రీయుతులు వై. గోపాలస్వామి ఎం. వరసింహారావుగార్లు కూడా మాట్లాడారు. కాసేపు పశ్యుడు శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ప్రదర్శనములో గెలుపొందిన 148 ఉత్తమ పశువులకు బహుమతులు పంచారు.

ఈ ప్రదర్శనములో కృష్ణా, నెల్లూరు, పశ్చిమ గోదావరిజిల్లాల పశువులు, మేకలు గొర్రెలు, కోళ్లు వగైరా ప్రదర్శింపబడినవి.

కృష్ణాజిల్లా

నందిగామ పంచాయతీసమితి అధ్వర్యమున గతమాసం 22 వ నందిగామలో కృష్ణాజిల్లా పశుప్రదర్శనను శ్రీ కొట్రగడ్డ భవానీశంకర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవసభకు కంచికచర్ల సమితి అధ్యక్షుడు శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. పాయంత్రం కాసనసభ్యుడు శ్రీ మూగంటి రామయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో బహుమతి ప్రదానం జరిగింది.

డిసెంబర్ 21, 22, 23 తేదీలలో పశుపతి మేళా ఉత్సవములు జరిగినవి. తొలిరోజా కాసనసభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు జండా ప్రతిష్ఠాపన చేశారు. పెనుగంచిప్రోలుసమితి అధ్యక్షుడు శ్రీ మేకా సత్యనారాయణ అధ్యక్షత వహించారు. కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. వి. ఆర్. జి. వరప్రసాదరావు మేళా ఉత్సవాలను ప్రారంభించారు. చివరిరోజు పాయంత్రం జరిగిన బహిరంగసభలో కిసీనిటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యను సన్మానించారు. వివిధ ఆటలపోటీలలో గెలుపొందినవారికి శ్రీ రేలంగి వెంకట్రామయ్య బహుమతులుపంచారు. నందిగామసమితి అధ్యక్షుడు శ్రీ కాపిరెడ్డి సత్యనారాయణ వందన సమర్పణచేశారు.

చిత్తూరు జిల్లా

జిల్లా పెటర్నరీ ఆఫీసరు శ్రీ కరీంఖాన్ పర్యవేక్షణక్రింద గతమాసం 24 వ కాళహస్తి టవున్‌లో పశుప్రదర్శనము జరిగినది. తాలూకాలో సుమారు 80 గ్రామాల పశువులు ప్రదర్శన పోటీలో పాల్గొన్నవి. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ బలరం మిరెడ్డి ప్రదర్శనను ప్రారంభించారు. పాయంత్రం శ్రీ ఎ. వి. గోపాలు నాయుడు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో, కాళహస్తి సమితి ప్రసిడెంట్ శ్రీ కన్నలి చిన్నరామిరెడ్డి ఉత్తమ పశువులుగా ఎన్నికైన జాబితా యజమానులకు బహుమతులు పంచారు. శ్రీయుతులు ఎల్లపరెడ్డి (మునిసిపల్ చైర్మన్), కరీంఖాన్ సాహెబ్, డా॥ సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు. విశేష ప్రదర్శనా బహుమతి అయ్యంగార్ వందన సమర్పణ చేశారు.

తూర్పుగోదావరి జిల్లా

గతమాసం 24 వ అమలాపురంలో తూర్పుగోదావరిజిల్లా పశుప్రదర్శనము జిల్లా కలెక్టరు శ్రీ ఏపీ. ఆర్. రామమూర్తి ప్రారంభించారు. పోటీలు జరుగుతూ శ్రీ కె. వి. వి. రామరావు కలెక్టరుకు స్వాగతం చెప్పారు. ఆరోజు పాయంత్రం పశువుల పరుగు పందేలు, ఏ పశువు ఎక్కువ పొలిస్తుందన్న పోటీ జరిగినవి.

పెటర్నరీశాఖ రీజనల్ అసిస్టెంటు డైరెక్టరు శ్రీ టి. సి. హెచ్. జాయుడు ఆధ్వర్యంక్రింద జరిగిన బహిరంగసభలో శ్రీ రామమూర్తి పదిమందికి స్వాగతం చెప్పారు. శ్రీయుతులు వి. వి. రామారావు, డి. వరహాలరాజు, ఎస్. కుక్కుటేశ్వరరావు, మంగిన వేణుగోపాలం, కె. వెంకటరత్నము ప్రభృతులు సభకు హాజరైనారు. కార్యదర్శి శ్రీ వి. మోహనరావు నివేదికను చదివారు. శ్రీయుతులు టి. సి. హెచ్. జాయుడు, డా॥ టి. రామమోహనరావు, కె. వి. వి. రామర్సు, తోట రామస్వామిగార్లు ప్రసంగించారు. పశ్చిమ సంపత్తిరం డెల్టా ప్రాంతానికి "కలెక్టర్ సెంటర్" ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని శ్రీజయుడు హామీ నిచ్చారు. తూ॥ గో॥ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి ఉత్తమ పశువులుగా ఎన్నికైనవాటి యజమానులకు బహుమతులు పంచారు. వి. మోహనరావు వందన సమర్పణ చేశారు.

మున్సిపల్ కార్పొరేషన్ల బాధ్యత

న్యూఢిల్లీ, జనవరి 8: యాదార్థమైన స్థానిక స్వపరిపాలనాశాఖలుగా పనిచేయాలంటే సంఘాలు ప్రజాస్వామ్య, స్వతంత్ర, లక్షణాలతో పర్విల్లేందుకు అఖిల భారత మేయర్ల మండలి కృషి చేస్తుందని ఇందుకు అవసరమైన పాలక సంఘాలు పనిచేయించాలని కొంబాయి మేయరు శ్రీ వి. వి. పరీఖ్ నేడు మండలి ప్రథమ సమావేశానికి అధ్యక్షతన వహిస్తూ సూచించారు. సమావేశాలు, గోష్ఠి, దంటివి ఈ మండలి నిర్వహిస్తుందని ఆంతరాయ గోష్ఠిలలోకూడా పాల్గొంటుందని చెప్పడించారు.

విజ్ఞాన భవనంలో జరిగిన ఈ సమావేశాన్ని శ్రీ భగవాన్ సహాయ్ ప్రారంభిస్తూ వివిధ నగరపాలక సంఘాలు పరస్పరం సలహాలు ఇచ్చుకుంటూ వుండాలని సూచించారు. నగర ప్రజలలో పారిశుద్ధ్యం, ఆరోగ్యం, క్రమశిక్షణ, పట్ల శ్రద్ధాసక్తులు కలిగించగలిగితే కార్పొరేషన్ల పని అవసరాలు త్వరగా పెరగగలవని తెలిపారు.

తాంబరం-వండలూరు మధ్య విద్యుత్ రైలు మార్గం

శ్రీ కామరాజ్‌చే ప్రారంభోత్సవం

మద్రాసు, జనవరి 8:

మద్రాసు-ఎగ్మూరు-విల్లుపురం విద్యుత్ రైలుమార్గపథకంలో మొదటి భాగమయిన తాంబరం-వండలూరు విద్యుత్ రైలు మార్గాన్ని మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ నేటి ఉదయం ప్రారంభోత్సవం జరిపారు. ఈ సందర్భంలో తాంబరం రైల్వేస్టేషన్ వద్ద జరిగిన సమావేశానికి కేంద్ర రైల్వేలుపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి అధ్యక్షత వహించారు.

దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ హెచ్. డి. సింగ్ స్వాగతోపన్యాసమిస్తూ మద్రాసు-ఎగ్మూరు-విల్లుపురం విద్యుత్ రైల్వేపథకాన్ని రైల్వే బోర్డువారు ఆమోదించారని, రు. 4.98 కోట్లు వ్యయమవుతుందని అందవలసివారని తెలియజేశారు. విద్యుత్ మార్గాల నిర్మాణానికి తక్కువ వ్యయ ప్రయాసలతో ఎక్కువ పౌకర్యాలు పనుకూర్చేందుకు ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని, ఇటీవల ఫ్రాన్సులో కనుగొన్న 25 కి వి. ఎ. సి. పద్ధతిని భారత్ రైల్వేలు ప్రయోగంగా తీసుకున్నారని, అప్రకారమే ఈవిద్యుత్-రైల్వేమార్గాన్ని నిర్మించినదని జరిగిందని, హంగేతిక, ఆర్థిక అంశాలను దృష్టిలో వుంచుకొని ఈ పథకాన్ని అంచెలవారీగా అమలుచేస్తారని శ్రీ సింగ్ చెప్పడించారు.

ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ మాట్లాడుతూ మద్రాసునగరంలో జనాభాకు తగినట్లుగా రుట్టుప్రక్కల ప్రాంతాలకు రవాణా వసతులను విస్తరించవలసిన అవసరత కాలాటికి పెరుగుతోందని, ఇప్పుడు ఏర్పాటు చేసిన ఈ విద్యుత్-రైలు మార్గం వల్ల ఈ ప్రాంతపు ప్రయాణీకుల కష్టం దులు చాలవరకు తొలగిపోతాయని, ఒకేమార్గం ఏర్పాటు చేయడంవల్ల సరిపోదని, రెండు మార్గాలు వుండాలని తెలియజేశారు.

రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి ఉపన్యసిస్తూ, విదేశీ ద్రవ్యం లభించక పోవడం మూలాన, కొన్ని సంవత్సరాల క్రిందట అమోదించిన ఈ పథకాన్ని నేడు అమలుచేయవలసి వచ్చిందని, అంచెలవారీగా పథకం లోని ఇతర భాగాలను కూడా అమలు చేయడం జరుగుతుందని, పథకానికి కలసివచ్చే పరిశ్రమలు భారతదేశంలో తయారు చేయబడుతున్నవని తెలిపారు.

అతరువాత శ్రీ కామరాజ్ స్విచ్ నొక్కి, విద్యుత్ రైల్వే మార్గానికి ప్రారంభోత్సవం జరిపారు. మద్రాసు బీచ్ స్టేషన్‌నుంచి విల్లుపురం వరకు 162.8 కి॥లో మీటర్ల దూరంవున్నది.

తాంబరం - విల్లుపురం మధ్య 5.2 కి॥లో మీటర్ల మేరకు విద్యుత్ రైలు మార్గం వేశారు. దీనికి కావలసిన విద్యుచ్ఛక్తి మద్రాసు రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు నుంచి లభ్యమవుతుంది.

కీ. శే. కామాసతి స్మారక తపాలాబిళ్లలు

జనవరి 26 న విడుదల

కోయంబత్తూరు, జనవరి 7: జనవరి 26-రిపబ్లిక్ దినోత్సవంనాడు భారత ప్రభుత్వం విక్కాకి కామాసతి స్మారక తపాలా బిళ్లలను విడుదల చేయనున్నదని శ్రీమతి లక్ష్మీమీనాక్షి వెల్లడి చేశారు.

కీ. శే. కామాసతి భారత మహిళల అభ్యుదయానికి పోరాడిన విప్లవ నాయకురాలు. రాజకీయ కార్యకలాపాలలో ఎట్టిపాత్ర తీసుకోకూడదనే నిబంధనపై బ్రిటిష్ ప్రభుత్వం అనుమతి 1962 లో మరణించేటానికి కొద్దిరోజులు ముందుగా భారతి పేరానికి తిరిగి కాపీ చిచ్చింది. ఆమె శతజయంతిని భారత దేశం గత సెప్టెంబర్‌లో జరిపింది.

లేఖలు

కొల్లిపర-తెనాలి బస్సులు

అర్యా, తెనాలి - కొల్లిపర - హనుమాన్‌పాలెం, బస్సులు 30-12-61 నుండి జాతీయముచేసినారు. కాని ప్రజలకు చిరకాల పౌకర్యముగా లేవు. పన్నెండు వేల పైచిలుకు జనభాగలిగిన, కొల్లిపర నుండి, ఉదయము 12 గంటల నుండి సాయంత్రము 8 గంటల వరకు బస్సులే లేవు. ప్రయాణీకులు తక్కువగాయున్న హనుమాన్‌పాలెంనుండి ఎక్కువట్రిప్పులు వేయుచున్నారు. అసలు బస్సులమీద 'కొల్లిపర' పేరుతప్పనిసరిగా ప్రయాణీకులందరూ, కొల్లిపర వెళ్లుతుంటారు. హనుమాన్‌పాలెం వెళ్లుతుందా? అని కండెక్టర్లను అడిగవలసిన పరిస్థితి ఏర్పడివేది. ఇదివరకు 'ప్రయివేటు' బస్సులవారు 'ఓవర్ లోడు' వేసేవారు కనుక 4 బస్సులు నడిపేవారు. కనుక ఇప్పుడే బస్సులు చాలటంలేదు. గుంటూరు-కొల్లిపరమధ్య రెండుబస్సులు నడిపిన, రద్దీతగ్గగలదు. 'లగేజీలకు ప్రతివానికి పదుకటికన్న ఎక్కువచార్జీ వసూలు చేయుచున్నారు. ఇందువలన ప్రయాణీకులు చాలకష్టనష్టాలకుగురై, విసుగుచెంది, వీటికన్న 'ప్రయివేటు' బస్సులే పౌకర్యముగా ఉంటేకంటున్నారు. కనుక ఆర్. టి. సి వారు పై విషయములు విచారించి తగుచర్య తీసుకొని, ప్రయాణీకులకు తగు పౌకర్యము కల్పిస్తారని కోరుచున్నాము.

(కొల్లిపర) అరిమండ పాపిరెడ్డి.
(ప్రధాన కార్యదర్శి, యువజన కాంగ్రెసు కమిటీ)

* * *

పోలింగు తేదీలు

అర్యా, కామన్న జనరలు ఎన్నికల తేదీలను ఆయా నియోజకవర్గములోని ఓటర్ల అనుకూలములనుబట్టి నిర్ణయించుకుంటే, రెండుదశలుగా ఓటర్లకు కొన్ని ప్రత్యేకమైన చిక్కులుండవు. ఉదాహరణమునకు గుత్తి, తాడిపత్రి నియోజకవర్గములలోని ఓటర్లకు పోలింగు జరుగు తేదీలను, జనవరి 19, 21, 23 లలో 19, 21 తేదీలు అనుకూలములు కావు. అంచేతనగా, ఈ రెండు నియోజకవర్గముల వారీయాలో పై రెండు తేదీలందు, రెండు వేర ఉత్సవములు జరుగనున్నవి. (1) శ్రీ పోలిశెట్టి రంగస్వామి రథోత్సవము (2) పప్పూరు అశ్వత్థ జాతోత్సవము. అందుచేత జనులందరు ఉత్సవ సంబంధాలకు వెళ్ళియుందురు. కాన ఈ రెండు నియోజకవర్గాలకు అనుకూల, అననుకూలములను గమనించి, పోలింగు తేదీలు నిర్ణయించుదురని మనవి చేయుచున్నాను.

ఏ. కొండన్న, గుత్తి.

* * *

అనంతపురంతిపాలాబట్వాడా

అర్యా! అనంతపురంపట్టణం గాంధి బజారులో తిపాల

ఎన్నికలు రణరంగాలు కావు; పార్టీ విధానాల పరీక్షా కేంద్రాలు

మొరార్జీ వివరణ: కమ్యూనిస్టుల శరీరా లిక్కడే వున్నా ఆత్మలు మరెక్కడో వున్నవని విమర్శ

కలకత్తా, జనవరి 7

ప్రజాస్వామ్య సోషలిజం ప్రవేశించేందుకు సామాజిక పరిణామాలు, ఆర్థిక స్వాతంత్ర్యం అవసరమనీ, వీటిని సాధించేనిమిత్తం ప్రజలు రానున్న ఎన్నికలలో కాంగ్రెస్‌నే బలపరచాలనీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు 24 పరగణాల నియోజకవర్గంలో ఉపన్యసించారు.

గంగాతీరాన ఉన్న ఈ పారిశ్రామిక ప్రాంతంలో శ్రీ దేశాయ్ మూడు ఎన్నికల ప్రచారసభలలో ప్రసంగించారు.

పోషకుల్ని పక్షపాతి చేసుకుని తమకు దేశంలోని అన్నివర్గాలు ప్రజలమధ్య ఐక్యతే అవసరం అని ఆయన అన్నారు. ఇంగువ భాషాపరమైన వివాదాలు లేని ప్రదేశాన్ని స్థాపించాలనీ, ఉత్పత్తిని అధికం చేయాలనీ, ఎక్కడా పరిపాలన పోకుండా మాచాలనీ, అందరికీ సమానావకాశాలు కలిగించాలనీ తరుచుగా వాటు, ఉద్యోగాలూ కలిగించి మూసపుల ప్రధానాంశాలు తీరిచిగాంగాపోవా ఇవ్వాలనీ, అందరికీ విద్యలభించ చేయాలనీ శ్రీ దేశాయ్ వివరించారు

"కమ్యూనిస్టులు భారత దేశంలో నివసిస్తున్నా వారు తమ ఆంతరాత్మలను మరెక్కడో విడిచిపెట్టారు చైనా భారత్‌లో 12 వేల మైళ్ళ భూభాగానికి పైగా ఆక్రమించినప్పుడు కూడ ఈ వివాదం ఏదో విధంగా పద్దు కాటు కావాలని వాదిస్తున్నారు.

'పద్దుకాటు' ఎవరివద్దనుంచో మీరో అడగవలసిన పుచ్చుకోండి. మీరో జరుపవలసిన మైళ్ళ ప్రాంతమా, లేదా కొన్ని అటూ ఇటూగానో ఇవ్వండని మనం చైనీయులతో చెప్పాలనా? మనం ఈ విషయంలో చాలా స్పష్టంగా ఉండి కుక్రమణ ఖాళీచేయమని చైనాను ఖచ్చితంగా హెచ్చరించాలి' అని శ్రీ మొరార్జీ అన్నారు.

ఎన్నికలు యుద్ధరంగాలు కావనీ, అవి పరీక్షా కేంద్రాలనీ, ఈ కేంద్రాలలో ఓటర్లముంగు వివిధ పార్టీలు తమ విధానాలను పరీక్షనిమిత్తం ఉంచాలనీ అంటూ శ్రీ మొరార్జీ 'తమ పరీక్షలో కాంగ్రెసు మహాత్తర విజయం పొందుతుందనటంలో సందేహం లేదు' అన్నారు.

ఎవో ఒక నియోజకవర్గంలో కాంగ్రెసు విజయం సాధించకపోయినా ప్రజాసేవ చేస్తూనే ఉంటుంది. ఏదో ఒకచోటికి ఆ నియోజకవర్గ ప్రజలు మిగిలిన విపక్ష ప్రజాసేవకం పలికే కాంగ్రెసును గురించి బలపరుస్తారు ఈ ధోరణే కాంగ్రెసుకు బలం చేకూరుస్తున్నది' అని ఆయన అన్నారు.

స్వతంత్రుడూగా పోటీచేసే వ్యక్తి ఎంతటి శుద్ధాచరణుడైనా అతనికి ఓటు ఇవ్వకూడదనీ, ఏదో ఒక పక్షానికి ఓటు చేయ వలసిందనీ, స్వతంత్ర పక్షాల వల్ల ఆయా నియోజకవర్గాలకు అంతగా ప్రయోజనం ఉండదనీ శ్రీ దేశాయ్ అన్నారు.

గోవా ఇప్పుడు భారత్ వలసట

పోర్చుగీస్ విదేశాంగ మంత్రి అసందర్భ వ్యాఖ్య

లండన్ జనవరి 7: భారత సేనల ఆక్రమణ క్రింద గోవా ఒక స్వాధీనమైన వలసగా తయారైనదని పోర్చుగీసు విదేశాంగమంత్రి డా॥ అల్బర్టో జోగీరా నేడు ఒక బ్రిటిష్ టెలివిజన్ గోష్ఠిలో అన్నారు.

ఈనాడు గోవా భారత పోలీసుల చేతుల్లో ఉంది అంతకుముందు గోవా గోవనుల చేతులలో నే ఉంది. ఈనాడు ప్రభుత్వం అంతా భారతీయుల హస్తగతమైంది ఇంతకుముందు ప్రభుత్వ యంత్రాంగం సమస్తమూ గోవనుల చేతిలో ఉండేది అని ఆయన అన్నారు.

గోవా విషయంలో భారతదేశంతో యుద్ధానికి దిగమని మేము బ్రిటన్‌ను ఎన్నడూ కోరలేదు, అలా కోరటానికి అవకాశం ఉండదని కూడ మేము ఊహించలేదు. అయితే భారతదుకాక్రమణను విరోధించటానికి ఇంకా అనేక ఇతర విధానాలూ మార్గాలు తప్పకుండా ఉన్నాయి అని ఆయన అన్నారు.

జైపూర్, జనవరి 7 జైసింగ్ అనే పాయువు పూలానికి చెందిన పైనిపడ్డ కొడుకు శాలను రోజులక్రితం బహదూర్ పురానికి వచ్చాడని అతను నిన్న పాయంకాలం, పానికలైన 9 మందిని కిరాతంగా తుపాకీతో కాల్చి చంపాడనీ అధికార పూర్వకంగా తెలుస్తున్నది. పేర్లపని ఆచూకీ తెలియడం లేదుట, చంపిన కారణంకూడ తెలియదు.

బెల్జియన్ జెట్ విమానం

టర్కీ-ఇరాన్ సరిహద్దుల్లో రష్యనుల స్వాధీనం

ఇస్తాంబుల్, జనవరి 8. టెహరాన్ నుంచి ఇస్తాంబుల్‌కు వస్తూ వున్న బెల్జియన్ విమానమొకటి కాందిశీకుడు 'పాలిజా' అనే జెట్ విమానాన్ని టర్కీ - ఇరాను సరిహద్దు ప్రాంతాలలో రష్యను జెట్ విమానాలు అటకాయించి స్వాధీనం చేసుకున్నాయి దానిని రష్యనులు కక్కుకు కాందిశీకుడు అర్మేనియాలో 'ఇరెవాన్' అనే ప్రదేశానికి తీసుకువెళ్లారని తెలుస్తోంది.

బెల్జియన్ "అకాన్వాల్ జెట్" విమానం నేటిమధ్యాహ్నం గం॥ 3.37 నిలకు టెహరాన్‌నుంచి బయలుదేరింటిటకాని మధ్యమధ్యంలో దాని రేడియో దిక్సూచి చెడిపోయిందని తెలుస్తోంది. కారణాలేవైనా జెట్‌లోని పైలట్ తమను రష్యను "మిగ్"లు విమానాలు చుట్టుముడుతున్నట్లు గమనించి "వాచిట్టూరా రష్యా మిగ్ విమానాలున్నాయి వారికి దాదాపు గుర్తించి యోగాలాలో తెగగు అని" వైర్‌లెస్ రేడియోలో చెప్పారుట తాను యెక్కడున్నది తెలుసుకోలేకపోవడం, తన రేడియో దిక్సూచి చెడిపోయిందనీ కూడా అపైలట్ మిరపెట్టుకున్నాడుట అటు తిరిగి తాను అ మిగ్ పైలట్ విమానాలను అనుసరించక గత్యంతరం లేనట్లు రష్యాలోకి కాలాలు వచ్చిన్నాము" అన్నట్లు తెలుస్తున్నది తప్ప మరే వర్తమానం చేరడంలేదు

శ్రీకృష్ణదేవుడు స్వస్థత

మాస్కో, జనవరి 6 హంగేరియన్ ప్రధాని శ్రీ కృష్ణదేవ నేడు తిరిగి తన కార్యాలయానికి వచ్చి పని చూసుకుంటున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు

శ్రీ కృష్ణదేవ్ యీవారం ఆరంభంలో కిత్సిర్‌రంతో బాధపడారనీ, యీ అస్వస్థత మూలంగా వేటనిమిత్తం కైలాసప్యాకు వెళ్ళవలసిన కార్యక్రమాన్ని వాయిదా వేయవలసి వచ్చిందనీ యిటీవలలో తెలియజేశారు

శ్రీ కృష్ణదేవ్ ఆరోగ్యాన్ని గురించి విలేఖరులు ప్రశ్నించగా శ్రీ కృష్ణదేవ మాస్కోలో యథాప్రకారం పని చూసుకుంటున్నారని యీ ప్రతినిధి తెలియజేశారు.

న్యూఢిల్లీ, జనవరి 6: 1961 సంవత్సరానికి ఉత్తమ చిత్రాలకు బహుమతులిచ్చే నిమిత్తం భారతప్రభుత్వము 'ఎంట్రీ'లను కోరింది శుక్రవారి 1 తేదీవరకు 'ఎంట్రీ' స్వీకరించి బడిన భారతీయ చిత్రాలు, నిర్మాతలు మూడు ఎంట్రీ అన్నముల కేంద్ర ప్రచార సమాచార మంత్రిత్వశాఖ నేడు ప్రకటించింది

'ప్రజాస్వామ్యబద్ధమైన సోషలిజం స్థాపనే కాంగ్రెస్ కార్యక్రమం'

స్వీయనియోజకవర్గంలో నెహ్రూ ప్రచారం

అలహాబాద్, జనవరి 7:

భారత ప్రజలు కాంగ్రెస్ సంస్థ కల్పించిన పవిత్ర, చారిత్రాత్మక కార్యక్రమాన్ని జయప్రదంచేసేందుకు రానున్న సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్‌నే పూర్తిగా బలపరచవలసిందని ప్రధాని నెహ్రూ నేడు తమ స్వంత నియోజకవర్గమైన ఫూల్పూర్ ఓటర్లను అభ్యర్థించారు.

హాట్నా నుండి నేటి ఉదయం ఫుల్పూర్ వచ్చిన శ్రీ నెహ్రూ తమ నియోజకవర్గంలోని సాహాపాన్, ఫూల్పూర్, మియాన్ కపూర్వా ధనుపూర్ లలో జరిగిన బాలుగు ఎన్నికల ప్రచార సభలలో ప్రసంగాలు చేశారు.

దేశంలో ఎవ్వరికీ తమ ఇష్టమొచ్చినట్టు సుస్థిర ప్రభుత్వం ద్వారా దేశాన్ని బలోపేతం చేసేందుకు ప్రయత్నించలేదు కాంగ్రెసు ఒక్కటే ప్రధాని అన్నారు

ప్రధాని నేడు తమ నియోజకవర్గంలో పండ్రెండు సభలలో పాల్గొనాలి

పార్టీపరీ జరిగిన ప్రత్యేక సభలలో ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ 14 సంవత్సరాలలో సాధించిన విజయాలను పేర్కొని కేంద్రంలోనూ, రాష్ట్రాలలోనూ సుస్థిర ప్రభుత్వం స్థాపించటానికి వీలుగా కాంగ్రెసునే బలపరచవలసిందని అరిచారాయ.

మతోన్మాదుని వాయకత్వాన కాంగ్రెస్ రాజకీయ స్వరాజ్యం సాధించి తీసాడు ఆర్థిక విప్లవాన్ని గొనితీసుకుపోవటంలో విమర్శిస్తూ ఉందనీ, కాంగ్రెసు తన పవిత్ర కార్యక్రమాన్ని కొనసాగించాలంటే ఆ పక్షాన్ని తిరిగి ఎన్నుకోవాలనీ ప్రధాని ఉద్బోధించారు.

పార్టీపద్ధ కాంగ్రెసు సేవాదళ వలంటీర్లు ప్రధానికి గౌరవ వందనం సమర్పించారు

పూల్పూర్ నుండి ప్రధాని నెహ్రూ దేశీయోనిక మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో కలసి ఫుల్పూర్‌కు కారులో వెళ్ళారు.

శంఖాలాలతో నెహ్రూకు జిందాబాద్ అనే నినాదాలతో ఫూల్పూర్ ప్రజలు ప్రధానికి బ్రహ్మాండమైన స్వాగతమిచ్చి పుష్పగుచ్ఛాలతో ముంచివేశారు.

ఫూల్పూర్‌లో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ తాను ఉపన్యాసం ఇవ్వటానికి రాలేదనీ ప్రజలను కలుసుకోవటానికి వచ్చానని అన్నారు కాంగ్రెసు తిరిగి అధికారానికి ఎన్నుకొనవలసిన అవసరాలనీ ఈ విషయం ఫూల్పూర్ ప్రజలకు చెప్పవలసిన అవసరం లేదనుకుంటాను. ఈ విషయం వారికి బాగా తెలుసు' అని శ్రీ నెహ్రూ అన్నారు

ఆ తరువాత ప్రధానమంత్రి కాగల్లో మియాన్-కా-పూర్వా అనే మారుమూల గ్రామానికి వెళ్ళారు ప్రధాని అక్కడికి వెళ్ళటం ఇదే ప్రథమం.

ప్రధాని జీపులో వెళ్తుంటే ఆయా గ్రామీణులు ఆయా ప్రాంతాలవద్ద రోడ్డు కిరువైపుల్లా గుమిగూడి ఉన్నారు

వాదాలతో శ్రీ నెహ్రూను అభినందించారు కొన్నిచోట్ల శ్రీ నెహ్రూ కిందికిగిడి ప్రజలను కుశలప్రశ్న చేశారు కొందరు గ్రామాలు ఇటీవలి కీలక వాయువులవల్ల తమ పశువులూ, పంటలకూ నష్టం కలిగిందని ప్రధానికి విన్నవించుకున్నారు. రైతుల విన్నపాలను ప్రధాని శ్రద్ధతో ఆలకించి తమవంతుకచ్చిన కాంగ్రెసువారిని ఆ విషయమై తగు సహాయం చేయవలసిందని ఆదేశించారు

మియాన్-కా-పూర్వాలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి తనకున్న ప్రమేయాన్ని చేసి సంఘటితం చేయగలిగితే కాంగ్రెసు మాత్రమేనని అన్నారు

ధనుపూర్ బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ పంచాయితీ రాజ్ స్థాపనతో స్వరాజ్యయుగంలో నవశకం ప్రారంభం కాగలదని అన్నారు

పంచాయితీ రాజ్యస్థాపనతో పంచాయితీల ద్వారా స్వీయాభివృద్ధికి కృషి చేసి ఆత్మ విశ్వాసం గ్రామీణులకు లభించగలదని శ్రీ నెహ్రూ అన్నారు

ప్రతి గ్రామంలోనూ ఒక పంచాయితీ పాఠశాల, ఒక సహకార సంఘం నూ ఉండి తీరాలని ప్రధాని అన్నారు.

రాజాలూ జాగీరీ దార్లు మధ్య గల పరస్పర వివాదాలవల్ల దేశం బలహీనపడిందనీ, ఇప్పుడు రాజాలు, జాగీరీ దారులు కాలం గతించిందనీ, ప్రజలే ఈ గడ్డకు అధికారులనీ కులమత భేదాల వివాదాలు విస్మరించి ప్రజలు జాతీయ సమైక్యతను కాపాడాలనీ ప్రధాని ఉద్బోధించారు

ఇంతకుముందు ప్రధాని నెహ్రూను ఆహ్వానిస్తూ దేశీయాంగ మంత్రి శ్రీ శాస్త్రి 'ప్రధాని నెహ్రూ ప్రపంచాయికాగ్రగణ్యుడని' అన్నారు.

'ఈ వాడాయన దేశంలో ఆర్థిక విప్లవాన్ని గొనితీసుకుపోవటంలో విమర్శిస్తూ ఉన్నారు అందువల్ల కాంగ్రెసు తిరిగి ఎన్నికోవటం ద్వారా ఆయన కార్యక్రమంలో ఆయనకు విజయం చేకూర్చండి' అని శ్రీ శాస్త్రి ఉద్బోధించారు

శ్రీశైలంలో సంక్రాంతి వుత్సవాలు

హైదరాబాద్, జనవరి 7. శ్రీశైలం మహాక్షేత్రములో సంక్రాంతి విశేష అర్చనలు, పూజలు జరుగుతున్నవనీ, అందులో భక్తులు ఎక్కువగా వచ్చి పాల్గొనాలని శ్రీశైల దేవస్థానము కార్యనిర్వాహక అధికారి శ్రీ పి. వీరా రామయ్య తెలుపుతున్నారు

ఈ సంవత్సరం సంక్రాంతి నాడు జరుగు పుష్పోత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య హాజరవుతారు ఈకల్యాణోత్సవాల సందర్భములో పురాణ కాలక్షేపాలు, హరికథలు జరుగుతాయి ప్రతి ఏడు సంక్రాంతి, శివరాత్రి, ఉగాది శ్రీ స్వామి కల్యాణోత్సవాలు జరుగుతూ ఉంటాయి

నూజివీడు - బందరు బస్సు ప్రమాదం

19 మందికి గాయాలు

విజయవాడ, జనవరి 7: నూజివీడు సమీపంలో ఆర్. టి. సి బస్సు మొన్న కాటేపల్లికు గుద్దుకున్న ప్రమాదంలో మొత్తం 19 మంది గాయపడ్డారని, వారిలో 4 గురికి తీవ్రగాయాలు తగిలాయని అధికారప్రకటనవల్ల తెలుస్తోంది.

గాయపడినవారందరూ నూజివీడులోని గవర్నమెంట్ హాస్పిటల్ లోను, అమెరికన్ ఆస్పత్రిలోను చికిత్సపొందుతున్నారని, డ్రైవరు కోలుకుంటున్నాడని, ముందు వోతున్న కారును బస్సు దాటివస్తుండగా ప్రమాదం సంభవించిందని చూచిన ఒకరు చెప్పారని ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణాసంస్థ డివిజనల్ కంట్రోలర్ నేటి రాత్రి ప్రకటించాడు

రిపబ్లిక్ దినోత్సవాల్లో గోవా పాల్గొంటుంది

న్యూఢిల్లీ, జనవరి 6 యిక్కడ జరిగే రిపబ్లిక్ దినోత్సవాల్లో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన గోవా పాల్గొంటుంది. రిపబ్లిక్ దినోత్సవాల ప్రదర్శనలలో పాలు పేందుకు గోవాలోని పౌరాధికారులు ఒక నృత్యబృందాన్ని పంపించదమన్నారు.

గోవాలోకూడా రిపబ్లిక్ దినోత్సవాలు తిరువాయిలో జరపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. గోవా స్వాతంత్ర్యం చూంటవలిచువారి ఆధికారికంగా జరిగే ఉత్సవాల్లో యిదే ప్రథమం (పథిక్)

భారత్‌కు అమెరికా సహాయం ఆగదు

డీన్‌రస్క్ ప్రకటన: గోవాపై చర్యవల్ల ఢిల్లీ వైదేశికనీతి మారినట్లు కాదని వివరణ

వాషింగ్టన్, జనవరి 8:

భారత్‌కు సహాయ కార్యక్రమాలను అమెరికా రద్దు చెయ్యబోదని, ఆర్థిక, సాంఘిక రంగాలలో భారత్ అభివృద్ధి కృషిపట్ల ఆసక్తికి స్వస్తి చెప్పడంకూడా జరగబోదని విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న టెలివిజన్ గోష్ఠిలో వివరపరిచారు.

"పెక్కు ఇతరరాజ్యాలకు విభ్రాంతి కలిగించే ఒక చర్యను భారత్ తీసుకొన్నమాట నిజమే. అయితే ఇది భారత్ విదేశాంగ విధానంలో పెద్ద మార్పును సూచిస్తుందనుకోము" అని శ్రీ రస్క్ తెలియజేశారు.

ఇంకా ఇలా పేర్కొన్నారు:

భారత్ చర్యకు కారణభూతమైన సమస్య చిరకాలంగా వున్నది. దాని స్వభావంలోకూడా కొన్ని ప్రత్యేక తేడా కలవు భారత్ తీసుకున్న చర్య ప్రపంచరాజ్యాలలో, తటస్థరాజ్యాలలో భారత్ ఖ్యాతిపై ఎలాంటి ప్రభావం తేగలదో ఇదమిద్ధంగా చెప్పలేకుండా వున్నాయి.

"భారత్ ఆర్థిక, సాంఘికాభ్యుదయకృషిలో అమెరికాకు ప్రధానాసక్తి కలదు మా ఆశయాన్ని పరిత్యజించలేదు గోవా సమస్య మూలంగా భారత్ పట్ల మా శ్రద్ధాసక్తులు తగ్గవు లేదు."

పశ్చిమరాజ్యసమితిమంచి పైదొలగలమని పోర్చుగల్ సూచనప్రాయంగా చేసిన హెచ్చరింపుగురించి ప్రస్తావించగా భారత్ పశ్చిమ రాజ్యసమితి ప్రణాళికకు విరుద్ధంగా బలప్రయోగానికి దిగినందుకల్ల సమితి శాంతిపాధన కృషిబలహీనమైనదని, అయినా పోర్చుగల్ తన చెడ్డ రింపును కార్యరూపంలో పెట్టదని ఆశిస్తున్నామని శ్రీ రస్క్ జవాబిచ్చారు.

శ్రీ రస్క్ ఇతర సమస్యలు గురించి కూడా ప్రస్తావించారు. వియాయుధీకరణ సాధనపై రష్యా, అమెరికాల దృక్పథంలో తీవ్ర వ్యత్యాసం వున్నదనీ, అందులోకి మార్చి 14 వ తేదీ నుంచి ప్రారంభం కాగల పశ్చిమ ప్రపంచ ప్రతినిధులపై తానేమీ కొండంత ఆశలు పెట్టుకోనడం లేదని ఆయన చెల్లడించారు

బెర్లిన్ సమస్య గురించి ప్రస్తావించి బలప్రయోగం అవసరం లేకుండా పాశ్చాత్య రాజ్యాలు, రష్యాయొక్క ముఖ్య ప్రయోజనాల సంరక్షణకు ఏర్పాట్లపై మాస్కోలో అమెరికా ప్రతినిధులు సంప్రతింపులు జరుపుతున్నారన్నారు గ్రోమికో, థాంప్సన్‌ల (అమెరికా రాయబారి) ముఖ్య సంప్రతింపుల ఫలితాలను ఇప్పుడే ఊహించి సాధ్యం కాదన్నారు.

బెర్లిన్ సమస్య పర్యవసానంలో వున్నందుకు, వివిధ ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్నందుకు తాము సంతోషిస్తున్నామన్నారు, ఇది మంచి మార్గ అవలంబనంగానే వున్నదని చెప్పారు.

డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి ఆరోగ్యం

మద్రాస్, జనవరి 7. ఇవాళ మద్రాసు గవర్నరు ఇక్కడ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కేంద్ర మంత్రి డాక్టరు బెజవాడ గోపాలరెడ్డిని మాచి యోగక్షేమాలు విచారించారు.

డాక్టర్ రెడ్డి కోలుకుంటున్నట్లు వారిని పరీక్షించిన డాక్టర్లు తెలియజేశారు. అయినా విశ్రాంతి అవసరమని భావించి కొన్ని రోజులవరకు ఎవరినీ చూడవద్దని డాక్టర్లు గోపాలరెడ్డిగారికి సలహా ఇచ్చారు.

యుగోస్లావియాలో భూకంపం

బెల్‌గ్రేడ్, జనవరి 8: ఎడ్రియాటిక్ తీరాన్ని ఆనుకొని వున్న కొండప్రాంతంలో నిన్న 8 గంటలలో 8 సార్లు భూకంపాలు సంభవించాయి చాలా చోట్ల భూమి కృంగిపోయి పెద్ద పెద్ద గుంటలు ఏర్పడినాయి. ఇళ్ళూ, పశువులూ మందలే వినాటికి చాలా నష్టం వాటిల్లింది ఒకమనిషి మృతిచెందాడు ఇద్దరికాడ తెలియలేదు. 10 మంది గాయపడ్డారు.

సరిహద్దు ప్రమాద నివారణకు కాశ్మీరీలు సమైక్యం కావాలి

జమ్మూలో ప్రజాసోషలిస్టు ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తూ అశోకమెహతా ఉద్బోధ

జమ్మూ, జనవరి 7:

ఉత్తర, పశ్చిమ సరిహద్దులనుండి వచ్చే ప్రమాదాన్ని ఎదుర్కోవటానికి జమ్మూ కాశ్మీర్ ప్రజలు సమైక్యంగానూ అప్రమత్తంగానూ ఉండాలని ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ అశోకమెహతా నేడు అభ్యర్థించారు.

ప్రజాసోషలిస్టు హరిజనమండలి, అకాలీదళాల సంయుక్త యాజమాన్యాన జరిగిన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ హిమాలయాలవైపు నుండి దేశం నేటివరకు ఎన్నడూ ప్రమాదాన్ని ఎదుర్కోలేదనీ, దేశపరిస్థితి నేటి అంత తీవ్రంగా మున్నెన్నడూ లేదనీ అన్నారు

'పాకిస్థాన్ చైనాలు రెండూ మన దేశంలోని విశాల ప్రాంతాలను నేటికీ కబ్జాచేసుకుని భారత శాంతిప్రియులకు భంగం కలిగించటానికి సిద్ధమయ్యాయి. ఈ దేశంలోని ద్విజాతిసిద్ధాంతాన్ని పూడ్చిపెట్టటానికి జమ్మూ కాశ్మీర్ ప్రజలు సమైక్యమై ఈ కార్యక్రమం నిర్వహించాలి' అని శ్రీ మెహతా అన్నారు.

శ్రీ మెహతా నేడిక్కడ ప్రజాసోషలిస్టు పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో లీడవాడు మరింత లీడవారైపోతున్నారని విమర్శించారు.

'దేశంలో రెండు కోట్లమంది ప్రజలకు పైగా రోజుకు రెండణాలు మాత్రమే సంపాదిస్తున్నారు' అని ఆయన అన్నారు.

గోవావిషయంలో ప్రభుత్వ తర్కం ఎడల సంతృప్తిని వెల్లడిస్తూ దీని ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే మాత్రమే లభించిందనీ, ప్రతిపక్షాల ఒత్తిడివల్లనే చర్య తీసుకోవటం జరిగిందనీ అన్నారు.

ప్రభుత్వ విదేశాంగవిధానాన్ని విమర్శిస్తూ స్వరాజ్యం వచ్చిన మూడు నెలలలో పాకిస్థాన్ భారతి పరిహద్దులు నవశక పర్యాయాలు అతిక్రమించిందనీ ఇప్పుడు చైనా భారత్‌లోని విపుల ప్రాంతాలను ఆక్రమిస్తూ ఉన్నదనీ అన్నారు.

భారతదేశంలో ఆర్థిక పరిస్థితులు బాగాలేకపోవటం వల్ల ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారనీ, ప్రభుత్వం అభివృద్ధి పథకాలకు మీద కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్నా ఎక్కువ ఆహారాన్ని ఉత్పత్తి చేయలేక పోతున్నదనీ శ్రీ మెహతా అన్నారు.

మతిపక్షాలకు ప్రజాసోషలిస్టు పార్టీ చేయూత నిస్తున్నదనే ఆరోపణను ఆయన ఖండించారు.

సైన్సు కాంగ్రెస్ రజతోత్సవసభ

ఢిల్లీలో వచ్చే జనవరి 3 నుంచి 9 వరకూ

కటక్, జనవరి 7: భారతీయ విజ్ఞాన పరిషత్ రజతోత్సవ సమావేశాలు వచ్చే ఏడాది జనవరి 3 వ తేదీనుంచి 9 వ తారీఖువరకూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం అధ్యక్షుడైన జనసుతాయని నేడిక్కడ సమావేశమైన సర్వసభ్యసంఘం వార్షిక సభలో ప్రకటించారు.

1962-64 సంవత్సరానికి అధ్యక్షుడుగా కలకత్తా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసరు బి. కె. సుహాను యెన్నుకున్నారు.

ఈ సమావేశాలకు ప్రొఫెసరు కొఠారి ఈ సంఘం అధ్యక్షుడుగా స్వీకరించి, సైన్సు కాంగ్రెసుయొక్క రజతోత్సవ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు

1962-68 సంవత్సరానికి విద్యావాక సంఘ సభ్యులు, కార్యవర్గం ముక్తసుగారి అందరి ఎన్నిక సమాప్తమై పేర్లు ప్రకటించారు.

కాంగోలో భారతసేన శాంతి ఉద్యమం

న్యూఢిల్లీ, జనవరి 6: కాంగోలో భారతసేన సుస్థిరశాంతికై చేపట్టిన కృషికి, పుష్కలానికి చిహ్నంగా, సైనికదళాలకు ఒక ప్రత్యేక పతకాన్ని, మరి అదు తపాలాబిళ్లను విడుదలచేయనున్నారు. న్యూఢిల్లీ, ఎరిజబెత్ విల్లీ, ఆల్బర్ట్ విల్లీలలో మన కాలివాడగరంలోను జనవరి 15 తారీఖున విడుదల చేస్తారని తెలుస్తున్నది.

ఈస్టాంపుల ఆవిష్కరణ భారత్‌లో సైనికదినంవారోత్సవాలలో ఏర్పాటు చేశారు.

"కాంగో సమితి [భారత్] సేవలకు అనే అక్షరాలతో యీ ప్రత్యేక స్టాంపు 1, 2, 5, 6, 18 వ యీ పైసల విలువలలో ముద్రిస్తారు.

గ్వాటిమాలాకు బ్రిటన్ ఆహ్వానం

ఉభయదేశాల సంబంధాలపై ఇష్టాగోష్ఠికి యత్నం

లండన్, జనవరి 7: ఉభయదేశాల సంబంధాల విషయంలో ఇష్టాగోష్ఠి సంప్రతింపులు జరపటానికి బ్రిటన్ గ్వాటిమాలాను ఆహ్వానించిందని నేడిక్కడ ప్రకటించారు

బ్రిటిష్ హాండురాస్‌పై తనకు పూర్వభాగ స్వాధికారం ఉందని గ్వాటిమాలా ఇటీవల తిరిగి ఒత్తిడిచేసింది.

ఓపిరి తిరగనీయకుండా బాధించే పాడి దగ్గుకు

త్వరితమైన, నిశ్చయమైన గృహస్థ నివారిణి

Alembic

గ్లైకోడిన్

టెర్పిన్ హైడ్రేట్

నేపాల్ రక్షణ

ప్రజల సంకల్పంపై మహేంద్ర వివరణ

ఖాట్మాండూ, జనవరి 8 నేపాల్ ప్రజల జీవితాలను అనుక్షణ సర్వసంసిద్ధులై వున్నారని నేపాల్ రాజు మహేంద్ర నిన్న రాత్రి యిక్కడ బర్మా ప్రధాని ఊను గౌరవార్థం జరిగిన రాజ విందులో పాల్గొనేవారు

ఎవ్వరిపైనా అవసరపడ్డ పక్షంలో తన్ను ఉద్దేశించి కాని, ఇతరుల వివాదాలను స్వప్రయోజనాలకు కొల్లగొట్టుకొనే నువ్వబుద్ధి కాని నేపాల్‌కు లేదని కూడా ఆయన అన్నారు

ఊను ప్రసంగిస్తూ అంతర్జాతీయ పరిస్థితి ప్రమాదభరితంగా వున్న ఈకాలంలో ఉద్రిక్తత తగ్గింపునకు బెల్గ్రేడ్ తటస్థ రాజ్యాల సమావేశ సర్వహించిన కృషివంటి కృషి కొనసాగి కలదని మహేంద్ర రాజు అంగీకరించగలరనే ఆశాభావాన్ని ప్రకటించారు.

నేపాల్‌లో జాలగు రోజులపాటు ప్రభుత్వ అతిథులుగా పర్యటించేందుకై ఊను సతీ సమేతంగా విమానంలో నిన్న నిక్కడకు వచ్చారు.

ఊను ధింజంగ్, పశుపతిజాన్, సూర్యాలలోని పోటీకి తిరిగి కేంద్రాలు తిరిగి నేపాల్ ప్రభుత్వదినాల అధీనమైనట్లు డాల్లింగ్ మంచి పీటి ఐ విలేఖరి వ్రాసుకున్నారు. భారతి పరిహద్దు గ్రామం నుంచి ఈ వార్త అందినదట లోగడ ఆ కేంద్రాలను సాయుధులైన నేపాల్ కాంగ్రెసు కార్యకర్తలు ఆక్రమించుకొన్నారట

ఇలాగుగా నేపాల్ ప్రభుత్వదినాలు ప్రశాంతిని తిరిగి నెలకొల్పినవి అక్కడ చాలా అరెస్టులు జరిగినట్లు తెలుస్తున్నది

హైదరాబాగు, జనవరి 7 నిన్న పాయంత్రం పోలీసులు ధూల్ పేట ప్రాంతంపై దాడి జరిపి 41 గాలన్ దొంగసారా పట్టుకున్నారు ఈదాడిలో అసిస్టెంటు కమిషనరు శ్రీ కిషన్‌సింగ్ ఎక్సయిజుసూపరింటెండెంట్ శ్రీ హమీద్ రత్నపాలాన్నారు. రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ ఎస్. ఎ. అయ్యంగార్, పంయుక్త కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ ఎక్సయిజు డిప్యూటీ కమిషనర్ శ్రీ మహమ్మదన్ ప్రభృతులు ఆ ప్రాంతాన్ని సందర్శించారు.

శాస్త్రం మానవ ఖ్యున్నతికేగాని మానవ వినాశానికి కాదు

భారత విజ్ఞాన పరిషత్ తీర్మానం

కటక్, జనవరి 7: "అధునాతన శాస్త్ర పురోగతి సాధించిన బ్రహ్మాండమైన శక్తి మానవ వినాశనానికిగాక మానవ కళ్యాణానికి, అభ్యున్నతికి ఉపయోగింపబడుతుంది అనే భరోసాను ప్రపంచానికి యావత్ ప్రపంచ శాస్త్రజ్ఞ విజ్ఞులు యివ్వాలని భారతీయ విజ్ఞాన పరిషత్ సర్వసభ్య సంఘం నేడొక తీర్మానం ద్వారా విజ్ఞప్తి చేసింది.

భారతీయ విజ్ఞాన పరిషత్ ఏకగ్రీవంగా అమోదించిన ఆ తీర్మానంలో యిలా వుంది

"మానవ మేధ నేడు జనకల్యాణానికి తోడ్పడేదిగా, సంస్కృతినీ, అజ్ఞానాన్ని తొలగించేదిగా వృద్ధిపొందిందని యీ సైన్సు కాంగ్రెసు భావిస్తున్నది. అభ్యున్నతి, శాంతి అనే కళ్యాణాన్ని ప్రపంచంలో అన్నిచోట్ల అందరు శాస్త్రవేత్తలు సాధించాలని ఈ పరిషత్ విజ్ఞప్తి చేస్తున్నది ఈ పరిషత్ సర్వసభ్య సంఘం నేడు మోహరించి వున్న అయిదు పశ్నావలపట్ల తీవ్ర ఆందోళన తెల్పుతున్నది మానవ కళ్యాణానికి శాస్త్రజ్ఞులు పాడుబడుటం

ఈ పరిషత్ అంగీకరించదగు మూడవ కళ్యాణానికి శాస్త్రీయ పురోగతిని వాడుకోవాలి."

ఈ తీర్మాన ప్రతిపాదన సమయంలో అధ

కేరళ కర్షకసంఘం ఆందోళన విరమణ

పెక్కు కోర్కెలపట్ల ప్రభుత్వ సుముఖత : కొట్టియూరు ప్రాంతంలో ఆందోళన కొనసాగింపు

త్రిచూరి, జనవరి 7: కమ్యూనిస్టు అధ్యక్షుడైన కేరళ కర్షకసంఘం 51 రోజులుగా సాగిస్తున్న ఆందోళన నేటి నుంచి నిలిపివేశారు. అయితే కొట్టియూరు కర్షక కార్యాదరణ సమితి మాత్రం ఆ ప్రాంతంలో ప్రభుత్వపై ఖరీదు పథకాయ కారిగా లేనందున ఆందోళనకొనసాగించాలని నిర్ణయించింది.

కర్షకసంఘం కోర్కెల విషయంలో కాలాన్నిబట్టి ప్రభుత్వపై ఖరీ సుముఖంగా వుందని దస్తావేజులేని కౌలుదారుల జాబితా తయారీ అంగీకరించడం, ఈ వర్షంలో బాధితులైన కొప్ప విజయమని కర్షకసంఘం ప్రకటించింది. 1957 ఎప్రిల్ 11 తరువాత కౌలుదారులు కాకిపడిన మెట్టాల మనూళ్లి విషయంలో కూడా సహాయకారిగావుండటానికి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలియజేసింది. భూమి తగాదాల తీర్పుసంఘాల కార్యకలాపాలను శీఘ్రతరిలో సమీక్షించి, అవసరమయితే పెంచటానికి అంగీకరించింది. రాష్ట్రంలో వ్యవసాయ సమస్యల పరిష్కారానికై రైతు సంస్థల ప్రతినిధులతోను, ఇతరులతోను ఒక సంఘాన్ని త్వరలో నుండి ఏర్పరచాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వివరించింది. కేరళ రైతులు సహనశక్తితో వ్యవహరించాలని సంఘం విజ్ఞప్తి చేసింది.

ఆందోళనలో 70 వేలమంది పాల్గొన్నట్లు సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఇ. గోపాలకృష్ణ మీనన్ విల్లడించారు. శ్రీయుతులు గోపాలన్, కె. కె. వారియర్, పి. కె. చాతన్, ప్రభృతి ప్రముఖ నాయకులు శిక్షణ అనుభవిస్తున్నారు.

రెండు కార్యాలయ ఖరీదు [illegible] జాబితాకి ప్రభుత్వం అంగీకారం తెలిపినట్లు సంఘం అధ్యక్షులైన శ్రీ ఉత్తి గోరీ శామన్ తెలిపారు. రైతులు సహనశక్తితో ప్రభుత్వాన్ని లొంగదీయ గలిగిందని ఒక సభలో చెప్పారు.

కొట్టియూరు కాళ్ల అధ్యక్షులు శ్రీ బలరాం, తమ సమితిమాత్రం ఆందోళన కొనసాగిస్తుందని, తమ ప్రాంతపు రైతులపట్ల ప్రభుత్వం ఏమీ శ్రద్ధ చూపలేదని చెప్పారు.

శ్రీధరన్ వ్యాఖ్య

ఆందోళన విరమణపై సంస్థ్రీప్రజా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ ఎ. శ్రీధరన్ ఒక ప్రకటనచేస్తూ ఇప్పటికే విఫలమైన ఆందోళనకు ఈ విరమణ ఆటాదం తెలపడంలేదని తెలిపారు. ప్రభుత్వ ప్రతినిధి ఇచ్చిన వివరణలు గ్రామ వికాసాలు, ఇదివరకే చెప్పారని, అప్పుడు ఆమోదించకుండా ఇప్పుడు కమ్యూనిస్టులు ఆమోదించారని వివరించారు.

కేరళ శాసనసభ

ఆర్. యస్. పి. సలహా

త్రివేంద్రం, జనవరి 7: కేరళ శాసనసభను రద్దుపరచి పార్లమెంటు ఎన్నికలతోపాటు తిరిగి కొత్తగా ఎన్నికలు జరపాలని రిపబ్లికన్ పార్టీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. కాంగ్రెసు ప్రజాసోషలిస్టు మిశ్రమ ప్రభుత్వానికి అధికారదాహంతప్ప, వేరే ఇద్దరిమధ్యా ఏ బంధాలూ లేవని తెలిపింది

ప్రభుత్వంపై అవినీతి, ఆశ్రిత పక్షపాతం, పనిమాంద్యం, పెందలాడ ఆరోపణలను కూడా చేసింది.

పార్టీ కార్యదర్శి శ్రీ శ్రీకంఠనాయరు స్వయాన ఒక ప్రతినిధివర్గం ఈ విజ్ఞప్తి సమర్పించింది.

ఎన్నికల కరపత్రాల ముద్రణ నియమాలు

ప్రభుత్వ వివరణ

హైదరాబాద్, జనవరి 8: కక్షే పాధారణ ఎన్నికల (1962) లో పోటీచేసే అభ్యర్థులూ, వారి పార్టీవారూ ఎన్నికల ప్రచారం సందర్భంలో పంపిణీ చేసేందుకై కరపత్రాలు, పోస్టర్లు, చిన్న పుస్తకాలు మొదలైనవాటిని ప్రకటిస్తారు కాబట్టి అట్టివారందరికీ, 1951 క సం పు ప్రజా ప్రాతినిధ్య చట్టం కొత్త సెక్షను అయిన (127-ఎ) సెక్షను నిబంధనలను గురించీ, యీ విషయంలో పాటించవలసిన చట్టబద్ధమైన నియమాలను గురించి తెలియపరచటం ఉచితమని భావించబడింది.

ప్రజాప్రాతినిధ్య చట్టం (127-ఎ) సెక్షను సమవరించి ముద్రించబడిన లేదా పోనియో చేయబడిన లేదా మరేదైనా విధంగా కాపీలు తీయబడిన (చేతితో వ్రాసినవి తప్ప) ప్రతి కరపత్రం, పోస్టరు మొదలైన వాటిపైన ప్రచురణకర్త, ముద్రాపకుల పేర్లు, చిరునామాలు వుండాలి. ఎన్నికల కరపత్రం లేదా పోస్టరు అంటే ఒక అభ్యర్థి లేదా అందరు అభ్యర్థులను బలపరచటానికి కాని లేదా వ్యతిరేకించటానికి కాని పంపిణీ చేయబడే ఏదైనా ముద్రిత కరపత్రం లేక అటువంటి మరేదైనా పత్రం అని అర్థం. ఎన్నికల ప్రహసనతో కూడిన పోస్టర్లు ప్రకటనపత్రాలు కూడా ఈ నిర్వచనం క్రిందికి వస్తాయి. అయితే ఎన్నికల సమావేశం లేక, సమాజం, స్థలం వివరాలు లేదా ఎన్నికల ఏజెంటు, కార్యకర్తలకు ఉద్దేశించిన సాధారణ సూచనలతో మాత్రమే కూడిన కరపత్రాలు, పోస్టర్లు మొందలైనవాటికి సడుపుకు యీ నిర్వచనం కర్తించదు.

ఎన్నికల కరపత్రం, పోస్టరు మొందలైన వాటిని ముద్రించదలచిన వారు ప్రచురణకర్త సంతకంతో సంబంధించిన వివరాలతో కూడిన పత్రాన్ని ముద్రాపకునికి ఇవ్వాలి. ప్రచురణకర్త సంతకంతోపాటు జాతీయత అతడు వ్యక్తిగతంగా ఎరుగున్న ఇద్దరు వ్యక్తుల అంతరాలు కూడా వుండాలి. ఈ పత్రాన్ని రెండు ప్రతులలో ముద్రాపకునికి అందజేయాలి. సదరు పత్రం ఇవ్వనిచో ముద్రాపకులు ఎన్నికల కరపత్రం లేదా పోస్టర్లు ముద్రణము చేపట్టకూడదు. పత్రాన్ని ముద్రించిన తరువాతి పనులు తమకు గడువులోపుగా ముద్రాపకుడు సదరు పుస్తకం ప్రతిని జాబితో కాటు కాపీయుమెంటు ప్రతిని జిల్లా మేజిస్ట్రేటుకు పంపించాలి. అట్లాగైతే పని జిల్లాప్రాంతంలోకాక రాష్ట్ర రాజధానిలో జరిగేదయితే పాటిని జిల్లా మేజిస్ట్రేటుకు బదులు ఎన్నికల ప్రధానాధికారికి పంపించాలి. ఇట్టి ప్రకారం ఇలా చేయటం అవసరం.

తమిళనాడు పాటించదలచారికి అరుదూపాలకరకు కైలంకేసు కాని లేక రు 2000 అ వరకు జరిమానాకాని లేదా యీ రెంటినీకాని విధించవచ్చు.

కాబట్టి ఎన్నికల ప్రచారం మొదలైనవాటికి సంబంధించినవ్యక్తి అందరూ యీ నూతనచట్టపు అగ్రత్తిగా గమనించి 1951 క సం. ప్రజాప్రాతినిధ్య చట్టం 127-ఎ సెక్షను నిబంధనలను పాటించవలసిందిగా కోరదగినవుతున్నది

గత మాసం 16 వ తేదీ గుంటకలో పురపాలకసంఘం నిర్మిస్తున్న 'బహిరంగ రంగస్థలాని'కి సినీనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్య, శ్రీమతి గిరిజగార్లు శంకుస్థాపన చేశారు.

దక్షిణరాష్ట్రాలకు ఐక్యపోలీసు వ్యవస్థ

బహుశా ఈ నెలలో స్థాపన

మద్రాసు, జనవరి 7: ఆంధ్రప్రదేశ్, మైసూర్, కేరళ, మద్రాసు రాష్ట్రాలు పాలుగూ కలిసి; దక్షిణ ప్రాంతం. ఈ దక్షిణ ప్రాంతానికి ఉమ్మడిగా పోలీసు బలం ఒకదానిని నెలకొల్పాలన్న ఆలోచన వున్నది. బహుశా అది యీ నెలాఖరులోగా ఫలవంతం కాకపోవచ్చు అని ఖంగా తెలియదు గాని నెలకొల్పబడవచ్చునని మద్రాసు రాష్ట్ర హోంమంత్రి శ్రీ భక్తవత్సలం పేడిక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఈ ప్రాంతీయ పోలీసుశాఖకు శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి ప్రారంభోత్సవం చేస్తారట. ఇదేసందర్భంలో ఆయన రాష్ట్రపోలీసుశాఖవారి పరిశోధనాలయం కూడా ప్రారంభిస్తారని శ్రీ భక్తవత్సలం చెప్పారు.

మద్రాసుకు గ్రేడ్ జైరెక్టరు రాక

ఝులక్ సబ్బు విడుదల

మద్రాసు, జనవరి 7: విస్తృత కాయం కాలు మద్రాసు ఉడీలాండ్సులో గోద్రేజ్ కంపెనీవారి కొత్త తయారీ మరొక బట్టలు పుదిక సబ్బు "ఝులక్" విడుదల సందర్భంగా జరిగిన అల్పాహార విందులో ఆ కంపెనీ డైరెక్టరు శ్రీ ఎస్. పి. గోద్రేజ్, "ఈ సబ్బు పొదుపుకు మరింత అందుబాటులో వుండి మంచి ప్రయోజనాన్ని ఇస్తుందని వివరించారు.

65 సంవత్సరాల అనుభవంగల గోద్రేజ్ కంపెనీవారు ప్రపంచంలోని బెజటబిల్ ఆయిల్ సబ్బును చేసిన మొదటగా 1920 లోనే దక్కించుకున్నారు. డైరెక్టరీ గోద్రేజ్ "ఉత్తర భారత్ లోకన్నా దక్షిణదేశంలో కేశము సబ్బుకు గిరాకీ వున్నది అనీ, ఖరీదు బిజా దక్షిణాత్యులు సింథాల్ కంటే సబ్బును కోరుకున్నారని" చెప్పి, దక్షిణభారత్ లో కూడా ఆదరణ చూపుతుని రెండు సంవత్సరాలు మరికొన్ని నెలకొల్పుతామని చెప్పారు.

ఈ సందర్భంలో జరిగినపథకం, అల్పాహారవిందుకు చదివిన కంపెనీ డీలర్లు, వాణిజ్యప్రముఖులు, పత్రికాప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ జర్నీస్ ఫుల్లో కార్యక్రమం చెప్పారు. పేర్లు మేనేజరు శ్రీ భక్తా పత్రికలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్ర, కేరళ, మైసూర్ ప్రతినిధులు కూడా హాజరయ్యారు.

ఉత్తర్ప్రదేశ్‌లో క్రొత్త ఖనిజాల స్థావరం

లక్నో, జనవరి 6: టెహెటు పరిహద్దు ప్రాంతంలోని ధనౌలి అనే పోట్ దాదాపు 13 మైళ్ళ పొడవుగల ప్రదేశములో ఒక ఖనిజాలస్థావరం కనిపించింది అప్పెప్పుడో ఉన్న ప్రాంతాలను పరిశోధించిన తరువాత రాష్ట్ర భూగర్భ పరిశోధకశాఖ డైరెక్టరేట్ వారు యీ సమాచారాన్ని వివరించారు. పుంగానీలోయలో 12,500,000 అ టన్నుల మాగ్నసైట్ ఖనిజం ఉందని కూడా వీరి అంచనాలవల్ల తేలింది. యిది యింతకు ముందు అల్మోరాజిల్లాలోని గిల్పిచిన్నలో 'ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్' వారు ఉందని అంచనా వేసిన 7,900,000 అ టన్నుల మాగ్నసైట్ కాక అదనంగా ఉన్నదన్న మాట మీరాపూర్ జిల్లాలోని బిన్నమసిఖోలాలో 3,500,000 అ టన్నుల 'మాడిలాం-హీట్-డ్యూటీ' సైట్ కూడా దొరకుతుందని భూగర్భ పరిశోధకశాఖవారు అంచనా వేశారు. వీటిలోటు, ఉక్కుకు కావలసేందుకు పనికి వచ్చే సున్నపు రాళ్ళు దాదాపు 50000,000 అ టన్నుల దొరకుతుందని, కూడా తెలిపారు.

కిల్లాంగ్, జనవరి 6: అస్సాంలో విద్యార్థులసంఖ్య 1960-61 క సంవత్సరంలోని 1,870,000 అ నుంచి 1965-66 నాటికి 2,000,000 అ దాదాపు పెరుగుతుందనుకుంటున్నారు. దీ నికి తగిన విధంగా 1960-61 లో ఉన్న 19,600 అ పాఠశాలలుకంటె సంఖ్య మూడవ పంచవర్ష ప్రణాళికా కాలానికి 26,000 అ కంటకు పెరుగుతుందని కూడా అంచనా చేశారు.

సంక్షేమ పాఠశాలలు

జిల్లా పరిషత్తులకు ఇవ్వరాదని ఉపాధ్యాయుల సంఘం అభ్యర్థన

బందరు, జనవరి 6: సాంఘిక సంక్షేమ శాఖ అధ్వర్యములోని పాఠశాలలను జిల్లా పరిషత్తులకు అనుబంధము చేయరాదని, జిల్లా కలెక్టరు నిర్వహణ క్రిందనే నడపాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ సంక్షేమశాఖ పాఠశాలల ఉపాధ్యాయ సంఘం యిటీవల తీర్మానించింది.

రాష్ట్రీయ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన ఉపాధ్యాయ సంఘ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు రాజారావుపల్లి అచ్యుతరామయ్య అధ్యక్షత వహించారు. ప్రతి పేజీ 10 వ తేదీలోగా ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని సంక్షేమ శాఖాధికారివారికి రాయాలని మరియు విద్యావిభాగానికి సౌకర్యములు కల్పిస్తున్నందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తూ తీర్మానించారు. కోశాధికారులు పి. కిరణ్ప్రకాశ్, అంకపల్లి వెంకట్రామయ్యగార్లు ప్రసంగించారు. శ్రీ బయ్యా వెంకన్న గారు సమావేశాన్ని ప్రారంభించారు. (స్వ. వి.)

కాంగ్రెసు-ఝార్ఖండ్ చర్చలు విఫలం

పాట్నా, జనవరి 7: కాంగ్రెసు—ఝార్ఖండ్ పార్టీల మధ్య బీహార్‌లో ఎన్నికలపొత్తు సాధించడానికి జరిగిన ప్రయత్నం మళ్ళీ విఫలమైంది. ముఖ్యమంత్రి శ్రీ బినోదానందఝా, ఝార్ఖండ్ నాయకుడు శ్రీ జయపాల్ సింగ్, కేంద్రమంత్రి శ్రీ మొరార్జీ, చర్చలలో పాల్గొన్నారు. తిరిగి చర్చలకు తామే తొలిపడ తీసుకోబోమని ముఖ్యమంత్రి తెలిపారు

కమ్యూనిస్టుపార్టి అభ్యర్థులు

విజయవాడ, జనవరి 7: కమ్యూనిస్టు పార్టీ కార్యనిర్వాహక మండలి మరో పార్లమెంటు సీటుకు, 8 శాసనసభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది.

అనంతపురం పార్లమెంటుసీటు: శ్రీ ఐ. పద్మనాభన్ (ఎం.ఎల్.సి); శాసనసభ స్థానాలు: కైకలూరు—శ్రీ అట్లూరి అర్జునరావు, అర్జిగడ్డ (కి)—శ్రీ సుందరరాజన్, మెదక్—శ్రీమతి ఆనంద కేవల్ కిషన్.

నెహ్రూ ప్రకటనపై పాకిస్తాన్ మౌనం

కాశ్మీర్ సమస్య విషయంలో

కరాచీ, జనవరి 17: కాశ్మీర్ భలమును కండి పళ్ళిమలో పెట్టి పాకిస్తాన్ ఆరగింపుపనుకోరాదు యిక్కడను నేడిఆపంచికమని పాట్నాలో భారతప్రధాని శ్రీ నెహ్రూచేసిన విస్పష్ట ప్రకటనపై యిక్కడ రాజకీయవర్గాలు ప్రస్తుతానికి మౌనం వహించి వున్నవి.

కాశ్మీర్ వ్యవహారాలశాఖ, విద్యాశాఖమంత్రి శ్రీ అకార్ హుస్సేన్‌ను పార్ అక్రమిత కాశ్మీర్ విలీనవిషయమని శ్రీ కృష్ణమీనన్ చేసిన ప్రకటనగురించి ప్రస్తావించగా ఆ పెదరింపులలో కొత్త ఏమీలేదని జవాబిచ్చారు.

కాశ్మీర్‌లోని యుద్ధవిరమణరేఖ శ్రీనగర్ ప్రాంతపాడక కాశాలదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ చేసిన ప్రకటన మించి తాను చెయ్యగలసింది లేదూ అంటూ, ఏమైన కాశ్మీర్ సమస్యను భద్రతామండలిలో త్వరలో ప్రస్తావిస్తామా కదా అని శ్రీ హుస్సేన్ పేర్కొన్నారు.

టిబెట్‌లో ప్రత్యేక కస్టమ్ కార్యాలయాలు

చైనా నిర్ణయం

పెకింగ్, జనవరి 6: ఇండియా నేపాల్ భూటాన్ దేశాలతో వ్యవహరించేందుకుగాను, టిబెట్ కొత్త ప్రత్యేక "కస్టమ్" ప్రాంతంగా పరిగణించి, దాని సరిహద్దులలో కస్టం కార్యాలయాలను చైనా ప్రభుత్వం యేర్పరిచినట్లు తెలుస్తోంది.

డిసెంబరు 15 వ తీసుకున్న నిర్ణయం నిబంధనలను "టాకుంగ్ పావో" పత్రిక నేడు యిచ్చింది.

టిబెటు పరిహద్దులలో ప్రత్యేకం గా వాణిజ్య కేంద్రాలలో కస్టమ్స్ కార్యాలయాలను ఏర్పరచారు. సాధారణంగా చైనా నిబంధనలు యీ కస్టం కార్యాలయాలకు వర్తిస్తాయిగాని యిది ప్రత్యేకంగా టిబెట్ పరిధులు టిబెట్ వ్యాపారాభివృద్ధికి అనుగుణంగా వుంటాయట. ఈ కార్యాలయాలనుండా దిగుమతులు టిబెట్ ప్రాంతంలో నే తప్ప దేశాలకుగాని కావుటకు మరో ప్రాంతానికి పంపకూడదుట.

ముఖ్యమంత్రి శ్రీ దాసోదరం సంజీవయ్య జనవరి 11 సాయంత్రము 4 గంటలకు గోలొండ కోటలో మొహర్రం పాహి గోరీలవద్ద ఖుల్ జీ పాదిరోత్సవాలకు అధ్యక్షత వహిస్తారు. 12 వ తేదీ ఉదయం 10 గంటలకు సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి పసుమర్తి రేగం ప్రదర్శనమునకు ప్రారంభోత్సవము జరుపుతారు.

బ్రిటన్‌లో 60 ఏళ్లకు పదవీ విరమణ

పథకానికి స్వస్తి

లండన్, జనవరి 6: మినిస్ట్రీ ఆఫ్ వర్క్స్ వారు ఆ మినిస్ట్రీలో పని చేసే పురుషులు అరవై ఐదేండ్లు నిండగానే పదవీ విరమణ చెయ్యాలనే పథకాన్ని విరమించుకున్నారు. 'ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ సర్వెంట్స్' వారు నిరసన తెలిపిన ఫలితంగా యీ నిర్ణయం జరిగింది. 65 ఏండ్ల వయసు యీ సంఘంలోని సభ్యులు జాగ్రత్తగానే తమలు నిర్వహించగలరని వారు వాదించారు

జైపూర్‌లో వరచిత్రాల శిల్పాల పోటీ

జైపూర్, జనవరి 6: వర్ణ చిత్రాలు, శిల్పాల పోటీని రాజస్థాన్ లలిత కళా అకాడెమీ వారు యేర్పాటు చేశారు. పోటీకివచ్చిన 300 అ చిత్రాలలో ప్రాచీన, ప్రయోగాత్మక, వ్యక్తిగతమైన చిత్రాలు ఉన్నాయి. గ్రాఫిక్ పద్ధతిలోనివి కూడా కొన్ని చిత్రాలున్నాయి. దాదాపు 80 శిల్పాలు కూడా పోటీకి వచ్చాయి, యీ చిత్రాలను, శిల్పాలను పరీక్షించేవారం ప్రదర్శిస్తారు.

గుజరాత్ విశ్వవిద్యాలయంలో ఇండాలజీ కోర్సు

రాజకోట, జనవరి 6: గుజరాత్ విశ్వవిద్యాలయ పర్యవేక్షణ కింద లాల్ భాయ్ దల్‌పత్ భాయ్ ట్రస్ట్ (అహమ్మదాబాదు) ఇండాలజీలో ఒక పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సును ఏర్పాటు చేయబోతున్నది. ఈ పథకం ప్రారంభం నుంచి యీ కోర్సు ప్రారంభిస్తారు. ఇందుకుగాను ట్రస్టు వాళ్లు ఒక భవనాన్ని నిర్మించారు.

ఫోన్: 32065

(గ్రామ్స్: 'ఇకాప్')

కె. ఆర్. పురుషోత్తమ దాస్
అండ్ సన్సు, జాయలర్సు.
72, తంబుసెట్టి వీధి, మద్రాసు-3.
ప్రేమతో రంగూన్ కమలాలు, సీమ కమలాలు మద్రాసులో మొదటగలవి, మీవద్ద దొరుకుతుంది అన్నవివరములకొరకు వ్రాయండి.

మిషనరీ

ప్రైర్కిన్స్ P6 ఇంజనులకు కాలిలో రీకండిషనింగ్ గ్యారంటీతో చేయబడును మరియు ట్రక్కులు, ట్రాక్టర్లు యోక్కు అన్నిరకములైన ఇన్‌కెక్టర్లకు పరీక్షలు చేయబడును. ఆధునిక యంత్ర పరికరములు, సురక్షితులైన పనివారు మీవద్ద గలరు. THE INDIAN ENGINEERING & TRADING CO. 26, Wallers Road, Madras-2



బిన్నీవారి కొత్తగుడ్డలు కట్టుకొని
సంక్రాంతి పండుగ చేసుకోండి

సంక్రాంతి పండుగకు మీరూ మీ కుటుంబానికి కావలసిన బిన్నీ గుడ్డలను కొనండి పిల్లలకు తల్లులకు కంగు రంగుల గుడ్డలు అందమైన కాటన్ వర్ణింగులు, ప్రింట్సు, బిన్నీర్సు మాదింగులు ఆకర్షణీయమైన అవలు విజ్ఞ చీరెలు నిండ్రు వర్ణింగులు అవి ఎంత ఆకర్షణీయమైనవో అంత మన్నికగలవి

వారని మీద ఏండ్ల తరబడి తనివితీర వాడవచ్చు మీకు చేనేత వస్త్రాలంటే యిష్టమా! అలాగైతే అందమైన రంగులవలవి, మన్నికైన పంచెక్స్ చేనేతవస్త్రాలు బిన్నీవారివే నిశ్చయించబడుచున్నవి చీరెలు గళ్ల వొక్కాగుడ్డలు. లోపములు మెరవైన వన్నీ దొరకును

బిన్నీ కమరక మైనవన్నిగుడ్డలు పంచెక్స్ వస్త్రాలు నిశ్చయంగా లభ్యమగునా బిన్నీవారు బోడమ ప్రదర్శనలో బిన్నీ వ్యాపారమం వరకే కాంట్రోల్ దరంతు కొనండి

QUALITY FABRICS
BINNY'S COLOURFAST

బకింగ్‌హామ్ & కర్నాటక్ కంపెనీ లిమిటెడ్
బెంగుళూరు ఉలెన్, కాటన్ & సిల్క్ మిల్స్ కంపెనీ లిమిటెడ్ • బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి గారు
IWT/87-1676

ఇప్పుడు! మునుపటి కంటే బాగుంది!

'ఆస్ప్రో'
క్రొత్త గులాబి మరియు ఊదా రంగు ప్యాకులో లభిస్తోంది

• ఆరోగ్యరక్షకముగా పీలుచేయబడినది
• గాలిచొరదు • తేమ మరియు మురికి నుండి మరక్షితము చేయబడినది మీరు ఎక్కడికైనా తీసుకు వెళ్లవచ్చును

'ఆస్ప్రో' వేసుకోండి—నొప్పులు మరియు బాధలు తలనొప్పి జలుబు మరియు జ్వరం మరియు జ్వరనిప్పులను పోగొట్టుకోండి. వెంటనే గుణము కలిగించే మందును వెనకా ముందూ చూడక వేసుకోండి మీకు అద్భుతముగా ఉపశమనము కలుగుతుంది! కాని తరువాత కలిగే ముందరికిదనము రేక విస్తారం ఉండదు.



కేశ శృంగారములోని సొగసు దనము

స్వస్తిక్ హెయిర్ ఆయిల్ వారి రు
శృంగారమయిన సొగసుదనమును తొందరలో తుంటలు నూనె మీద కూడుకుని మృదువుగా మరియు మనోహరముగా అగుపడుతుంది.

స్వస్తిక్ హెయిర్ స్టైల్ "అలంకార్"

స్వస్తిక్ ఆయిల్ వర్క్స్ లి., బొంబాయి

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor : Sambhu Prasad. Phone: Madras . 22244 & 21747 Hyderabad 5703